# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, 21 మే, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కవిత జ్యుడీషియల్ రిమాండ్ మళ్లీ పొడిగింపు

**దిల్లీ:** దిల్లీ మద్యం విధానానికి సంబంధించి సీబీఐ కేసులో భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని న్యాయస్థానం పొడిగించింది. జూన్ 3 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు జడ్జి కావేరి బవేజా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల మే 20 వరకు పొడిగించిన రిమాండ్ గడువు నేటితో ముగియడంతో అధికారులు తాజాగా కోర్టులో హాజరు పరచగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చారు.


**ఈడీ కేసులోనూ కస్టడీ పొడిగింపు:** ఈడీ కేసులోనూ కవితకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటుపై కోర్టులో వాదనలు జరిగాయి. కవిత సహా నలుగురు వ్యక్తులు దామోదర్, ప్రిన్స్ కుమార్, అరవింద్‌సింగ్, చరణ్ ప్రీత్‌పై చార్జిషీ టు దాఖలు చేశామని, వారి పాత్రపై ఆధారాలను పొందుపరిచామని ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఆ తరువాత తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్రంలో అధికార పీఠం ఎవరికి దక్కనుందో జూన్ 4న తేలనుంది. ఆ తర్వాత కాంగ్రెస్ హై కమాండ్ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే విషయంలో దృష్టి సారిస్తుందని నేతలు చెబుతున్నారు.

# పీసీసీ రేసు..

## ఆశల పల్లకిలో పలువురు నేతలు





హైదరాబాద్, మే 20 (వాయిస్ టుడే)

పీసీసీ చీఫ్‌గా జూన్ 26, 2021లో రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. అప్పటి నుండి రేవంత్ రెడ్డి సారధ్యంలో శాసన సభ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంది. జీరోగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతమయ్యారు. వెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రేవంత్ సారధ్యంలోనే మళ్లీ సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగింది. ఆయా సర్వేలు చెప్పినట్లు రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకుంటుందన్న నమ్మకంలో హస్తం నేతలు ఉన్నారు. సారధ్య బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తనదైన దూకుడుతో రేవంత్ రాజకీయాలు సాగించారు. వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లోను మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని కాంగ్రెస్ అగ్రనాయకత్వం నమ్మకంతో ఉంది. ఇక రాష్ట్ర పాలనా వ్యవహారాలపై రేవంత్ పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించేలా, వెసులుబాటు కల్పించేందుకు గాను టీపీసీసీ బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తారని ప్రచారం సాగుతోంది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అధిష్టానంతో దగ్గర సంబంధం ఉన్న నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రితో కలుపుకుని రాష్ట్ర క్యాబినెట్ సంఖ్య 18 ఉండాలి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది క్యాబినెట్లో ఉన్నారు. మిగిలిన ఆరు ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే దీని మీద అధిష్టానానికి ఓ క్లారిటీ ఉందని, సామజిక వర్గాలవారీగా, జిల్లాల వారీగా ప్రాతినిధ్యం ఇచ్చే రీతిలో మిగిలిన ఆరు స్థానాలను భర్తీ చేస్తారని కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ తంతు ముగియగానే.. పీసీసీ సారధ్య బాధ్యతలను రేవంత్ రెడ్డి నుంచి తప్పించి పూర్తిగా పాలనపై దృష్టి సారించేలా వెసులుబాటు కల్పిస్తారని చెబుతున్నారు.

కొత్త పీసీసీ చీఫ్ గా సీనియర్ నేతకు అవకాశం దక్కుతుందంటున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ఆయా సామాజిక వర్గాల నుంచి కీలక నేతలు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలను కలిసినప్పుడల్లా తమ సీనియారిటీనీ, పార్టీ సేవలను, అధిష్టానం పట్ల తమ విధేయతను ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పీసీసీ చీఫ్ రేసులో మంత్రి భట్టి విక్రమార్క సహా, ప్రస్తుత పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే సంపత్, మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ వంటి నేతలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే అధిష్టానం ఎవరికి అభయహస్తం ఇస్తుందో మాత్రం వేచి చూడాల్సిందే. పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి వందకు వంద శాతం సక్సెస్ కావడంతో ఆ తర్వాత పగ్గాలు స్వీకరించే నేత కుడా ఆ మేరకు సామర్ధ్యంగల వ్యక్తే ఉండాలన్నది అధిష్టానం యోచనగా పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. అంతే కాకుండా గాంధీ కుటుంబం పట్ల విధేయత తప్పనిసరి అర్హతగా కాంగ్రెస్ చరిత్ర తెలిసిన వారు ఎవరయినా చెబుతారు. అంతే కాకుండా.. ఏ సామాజిక వర్గానికి ఈ దఫా అవకాశం ఇస్తారా అన్నది కూడా పార్టీ లో ఉత్కంఠకు తెరలేపుతోంది. పీసీ చీఫ్ గా ఎస్సీ సామాజిక వర్గం నుండి అవకాశం ఇస్తారా.. లేక బీసీల నుండి అవకాశం ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. లేదంటే... ఓసీల నుండి అంటే రెడ్డి సామాజిక వర్గానికే మళ్లీ ఆ పీఠం దక్కుతుందా అన్న అంశంపైన పార్టీలో చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా... వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేసే కార్యచరణలో భాగంగానే పీసీసీ పీఠం సమర్ధుడైన వ్యక్తికి దక్కుతుందని, ఇప్పటికే అన్ని రకాలుగా పార్టీ హైకమాండ్ ఈ విషయంలో తనకు కావాల్సిన సమాచారం సేకరించిందని హస్తం నేతలు చెబుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఎవరికి ఓటు వేస్తారా అన్న విషయం పైన చర్చలు సాగుతున్నాయి. అటు ప్రభుత్వం %–% ఇటు పార్టీ సమన్వయంతో నడవాలంటే.. రేవంత్ రెడ్డికి సహకరించే వ్యక్తే పీసీసీ చీఫ్ గా ఉండవచ్చని.. ఈ అంశం కూడా పీసీసీ చీఫ్ ఎంపికలో ప్రధాంగా మారవచ్చన్న ఉహాగానాలు వెలువడుతున్నాయి. అటు సోనియా గాంధీ సహా, రాహుల్, ప్రియాంకలతో రేవంత్ కున్న సంబంధాల దృష్ట్యా ఈ ఎంపికలో రేవంత్ పాత్ర ప్రముఖంగా ఉండవచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత పీసీసీ చీఫ్ మారడం ఖాయమని...




స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్త సారథి నేతృత్వంలోనే తెలంగాణ కాంగ్రెస్ వెళ్లనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగా ఇప్పటి నుండే... పార్టీ అగ్రనేతల కనుసన్నల్లో పడేందుకు ఆశావాహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను పార్టీ ముఖ్య పదవిని దక్కించుకునేలా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు.



# వరంగల్‌కు ఎయిర్ పోర్టు

**వరంగల్, మే 20 (వాయిస్ టుడే):** దశాబ్దాలుగా వరంగల్ వాసులు ఆశగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుంది. వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా వీడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తరవాత వరంగల్ విమానాశ్రయం వ్యవహారాలపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వరంగల్ ప్రాంతీయ విమానాశ్రయం విషయంలో కొంతకాలంగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ సైలెంట్‌గా ఉంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ.. వరంగల్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. దీంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై ఏఏఐ అధికారుల్లో కదలిక వచ్చింది. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సమీక్షించేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల బృందం త్వరలో రాష్ట్రానికి రానున్నట్లు తెలుస్తోంది. వరంగల్‌లో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్‌ను పరిశీలించి, ఉన్నతాధికారులతో చర్చలు నిర్వహించనున్నట్లు సమాచారం. అప్పుడు ఎయిర్ పోర్టును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమా? లేక మునుపటి ప్రభుత్వం నిర్ణయం ప్రకారం దశల వారీగా అభివృద్ధి చేస్తారా అనేది తేలనుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్స్ నిర్మాణానికి 706 ఎకరాల భూమిని కేటాయించారు. దానికి అదనంగా మరో 253 ఎకరాలు కేటాయిస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల – మిగతా 2వ పేజీలో




**నల్గొండ, మే 20 (వాయిస్ టుడే):** యాదాద్రి ఆలయ పరిధిలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో ప్లాస్టిక్‌పై నిషేధం విధించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, వస్తువులు, కవర్లను నిషేధిస్తూ యాదాద్రి ఆలయ కార్యనిర్వహణాధికారి దేవస్థానంలోని వివిధ విభాగాలకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, వస్తువులు, కవర్ల స్థానముల్లో ప్లాస్టికేతర వస్తువులను మాత్రమే వాడాలని పేర్కొన్నారు.

**ఆ భక్తలకు డ్రెస్ కోడ్..:** తిరుమల తరహాలోనే యాదాద్రిలో మరో నిర్ణయం అమల్లోకి రానుంది. వీఐపీ బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులు డ్రెస్ కోడ్(సంప్రదాయ దుస్తులు) తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని ఆలయ ఈవో స్పష్టం చేశారు.ఆర్జిత పూజల్లో పాల్గొనే భక్తులు కూడా సంప్రదాయ దుస్తులు ధరించాల్సి ఉంటుందని తెలిపారు. జూన్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ధర్మ దర్శనం క్యూలైన్లో వచ్చే భక్తులకు ఈ నియమం వర్తించదన్నారు.యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 20 జయంత్యుత్సవాలు ప్రారంభం కానున్నాయి. 22 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. 20వ తేదీన ఉదయం స్వస్తివాచనం, పుణ్యాహవచనం, లక్షకుంకుమార్చన పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. తిరువెంకటపతి అలంకార సేవోత్సవం కూడా నిర్వహిస్తారు.

**యాదాద్రి టూర్ ప్యాకేజీ:** యాదాద్రితో పాటు మరికొన్ని ఆలయాలను చూసేందుకు తెలంగాణ టూరిజం ప్యాకేజీని ప్రకటించింది. అతి తక్కువ ధరలోనే ప్రతి శనివారం తేదీల్లో ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. బస్సు జర్నీ ద్వారా ఈ ప్యాకేజీని ఆపరేట్ చేస్తున్నారు. https://tourism.telangana.gov.in/p వెబ్ సైట్‌లోకి వెళ్లి ఈ ప్యాకేజీని బుకింగ్ చేసుకోవచ్చు.

**యాదగిరిగుట్ట టూర్ ప్యాకేజీ వివరాలు:** తెలంగాణ టూరిజంను ప్రకటించింది. హైదరాబాద్ నుంచి ఈ ప్యాకేజీని ఆపరేట్ చేస్తున్నారు. ప్రతి శనివారం తేదీల్లో ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. ఏసీ మినీ కోచ్ లో జర్నీ ఉంటుంది.

టికెట్ ధరలు – పెద్దలకు రూ. 1499, పిల్లలకు రూ.1199

కేవలం ఒకే ఒక్క రోజులో ఈ ప్యాకేజీ ముగుస్తుంది.

ఉదయం 9 గంటలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ నుంచి స్టార్ట్ అవుతారు.

10:30 గంటలకు కొలనుపాకకు చేరుకుంటారు. పురాతన జైన్ ఆలయాన్ని దర్శించుకుంటారు.

11:30 AM గంటలకు కొలనుపాక నుంచి బయల్దేరుతారు.

12:30 PMకు యాదగిరిగుట్టలోని ఆలయాన్ని సందర్శిస్తారు. 2లో



# ఆ ముగ్గురు ఎమ్మెల్యేల కథేంటీ

**హైదరాబాద్, మే 20 (వాయిస్ టుడే):** బిజెపికి సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అవ్వడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ముథోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ ఆదివారం రేవంత్ ను కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహణకై ఈసీ పర్మిషన్ కోసం వెయిట్ చేస్తుండగా.. ఈ ముగ్గుకు ఆయనతో భేటీ అయ్యారు. పలు రైతు సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌కు రిప్రెసెంటేషన్ ఇచ్చారు. పైకి ముగ్గురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని రైతు సమస్యల పరిష్కారం కోసం కలిసినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికిని అంతర్గతంగా మాత్రం రాజకీయ వర్గాల్లో మరో రకమైన డిస్కషన్ నడుస్తుంది. బిజెపికి సంబంధించిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు గతం లో కాంగ్రెస్తో అవినాభావ సంబంధం ఉంది. బిజెపి శాసనసభా నేతగా ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి –2వ పేజీలో

# ఆ ఆరుగురు ఎవరు?

**హైదరాబాద్, మే 20 (వాయిస్ టుడే):** తెలంగాణలో మంత్రి వర్గం విస్తరణపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కేబినెట్ లో సీఎంతో కలిపి మొత్తం 12 మంది మంత్రులు ఉన్నారు. సాధారణంగా ముఖ్యమంత్రితో కలిపి కేబినెట్ లో మొత్తం 18 మంది మంత్రులు ఉండొచ్చు. అంటే ఇంకా రేవంత్ కేబినెట్ లో ఆరుగురి వరకు అవకాశం ఉంది. అయితే కేబినెట్ లో చోటు దక్కించుకోవడం కోసం ఆశావహులు ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారు. మొదట్లో లోక్ సభ ఎన్నికలు అనంతరమే కేబినెట్ విస్తరణ ఉంటుందని పీసీసీ వర్గాలు వెల్లడించినా.....ఇప్పటివరకు దాని ఊసే లేదు. మిగిలిన ఆరుగురు మంత్రులను జిల్లాలు, సామాజిక వర్గం ఆధారంగా ఎంపిక చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే అనేక సార్లు తెలిపారు. ప్రస్తుతం కేబినెట్ లో హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. వరంగల్, నల్గొండ, కరీంనగర్ నుంచి ఇద్దరు చొప్పున మంత్రులు ఉండగా......మహబూబ్ నగర్ లో ముఖ్యమంత్రితో కలిపి ఇద్దరు మంత్రులు, మెదక్ లో ఒకరు.....ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశం కల్పిస్తూ......సామాజిక వర్గాల వారీగా ఈ ఖాళీలను భర్తీ చేయనున్నారు.

ఇక భాగ్యనగరం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ లేకపోవడంతో......బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యేను కాంగ్రెస్ కు చేర్చుకుని ఆయనకు మంత్రి పదవి కట్టబెడతారని సమాచారం. రంగారెడ్డి నుంచి పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పోటీ పడుతున్నారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో కూడా ఇద్దరు చొప్పున కాంగ్రెస్ నేతలు తమకే మంత్రి పదవి ఇవ్వాలని హైకమాండ్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కేబినెట్ లో సామాజిక వర్గాల ఈక్వేషన్ పరిశీలిస్తే......సీఎం రేవంత్ రెడ్డితో కలిపి ఓసీ వర్గానికి చెందిన మంత్రులు మొత్తం ఏడుగురు ఉండగా.....ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక్క ఎస్టీ మంత్రి ఉన్నారు. కేబినెట్ లో మైనారిటీ నేతలు లేకపోవడంతో ఆ వర్గానికి చెందిన వారికి దక్కే అవకాశం ఉంది. ఇటు బీసీ, ఎస్సీల సంఖ్య కూడా కేబినెట్ లో పెంచనునట్టు తెలుస్తుంది.ఇదిలా ఉంటే మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారట. లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనంతరం చేద్దామా? లేక స్థానిక – 2వ పేజీలో

## బెంగళూరు రేవ్ పార్టీలో తెలుగు రాష్ట్రాల ప్రముఖులు!

2లో

వాసు సహా ఐదుగురి అరెస్టు.. 25 మంది యువతులతో పాటు 100 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం చెల్లింపు
సన్నబియ్యం పండించే రైతులకు రూ.500 బోనస్

2లో

## మరో హామీని తుంగలో తొక్కారు.. కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు విమర్శ



2లో

# వరంగల్‌కు ఎయిర్ పోర్టు

(మొదటిపేజీ తరువాయి)

షెడ్యూల్‌కు ముందు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు హైదరాబాద్ జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి కూడా అనుమతులు తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వం నుంచి వచ్చిన భూమి కేటాయింపు ఉత్తర్వులతో ఏఏఐ అధికారులు వరంగల్‌లో పర్యటించారు. విమానాశ్రయం నిర్మాణం, అక్కడి పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. దాని తరువాత ఏఏఐ అధికారుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఎలాంటి సమాచారం లేదు. దీంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై అయోమయం నెలకొంది. విమానాశ్రయ నిర్మాణం కోసం పరిశీలన చేశారా? లేక మరేదైనా కారణాలతో సర్వే చేశారా? అనే విషయంపై ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టత రావాల్సి ఉంది. వరంగల్ విమానాశ్రయాన్ని దశల వారీగా విస్తరించాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఏటీఆర్ స్థాయి చిన్న విమానాల రాకపోకలు సాగించేలా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలనుకున్నారు. ఇందు కోసం 253 ఎకరాలను కేటాయించింది. అయితే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కనీసం 400 ఎకరాలు కావాలని ఏఏఐ అధికారులు తమ నివేదికలో వెల్లడించారు. అలాగే విస్తరణకు సుమారు రూ.1,200 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే అంత మొత్తాన్ని ఖర్చు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ సమయంలో ఆసక్తి చూపలేదని ఏఏఐ అధికారులు తెలిపారు.అయితే వరంగల్ విమానాశ్రయంలో రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్లతో విమానాల రాకపోకలకు ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అణుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సూచించింది. కానీ దానిని నిపుణులు వ్యతిరేకించారు. ఒకేసారి నిర్మాణాన్ని చేపడితే అన్ని రకాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. అంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఆ విషయం కాస్తా అటకెక్కింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించడంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది. విమానాశ్రయ నిర్మాణానికి రేవంత్ సర్కార్ సుముఖత వ్యక్తం చేసినా అది ఏ స్థాయిలో ఉంటుందో తెలియాల్సి ఉంది.

# యాదాద్రిలో భక్తులకు డ్రెస్ కోడ్

(మొదటిపేజీ తరువాయి)

1:30 PM to 2:00 PM హరిత హెూటల్‌లో భోజనం చేస్తారు. 4:30 PM సురేంద్రపురికి వెళ్తారు. ఇక్కడ ప్రముఖ ఆలయాల సెట్టింగ్‌లను చూస్తారు. 9:30 PM గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటారు.

https://tourism.telangana.gov.in/ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బుకింగ్ తో పాటు పూర్తి వివరాలను తెలుకోవచ్చు. ఒకే ఒక్క రోజులోనే యాదాద్రితో పాటు మరికొన్ని ప్రాంతాలను చూసేందుకు ఈ టూర్ ప్యాకేజీని ఎంపిక చేసుకోవచ్చు. టూరిజం వెబ్ సైట్‌లో మరిన్ని ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి.

# ఆ ఆరుగురు ఎవరు?

(మొదటిపేజీ తరువాయి)

సంస్థల ఎన్నికలు ముగిశాక చేద్దామా? అని సీఎం మంత్రులను, ఎమ్మెల్యేలను అడుగుతున్నారట. మరోవైపు పీసీసీ పదవికి కూడా ఆశావహుల సంఖ్య పెరిపోయింది. లోక్ సభ ఎన్నికల అనంతరం రేవంత్ రెడ్డి పూర్తిగా సీఎం బాధ్యతలు తీసుకుంటారని, ఆయన స్థానంలో మరొకరిని పీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తామని కాంగ్రెస్ అధిష్టానం గతంలోనే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ పదవిని దక్కించుకోవడం కోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. పీసీసీ రేసులో ప్రధానంగా మధు యాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, సంపత్ కుమార్, జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, రాజా గోపాల్ రెడ్డి ఉన్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేల కథేంటీ


(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు ఆరు నెలల ముందు కాంగ్రెస్ నుంచి బిజెపి పార్టీలో జాయిన్ అయి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అందువల్ల ఆయన ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులతో కూడా నిరంతరం టచ్ లో ఉంటారనే ప్రచారం ఉంది. ఇక మరో ఎమ్మెల్యే రామారావు పటేల్ కు కూడా ఇదే నేపథ్యముంది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గతంలో రాజకీయంగా అంతగా ఆక్టివ్ గా లేని వ్యక్తి. కానీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ఆయన ఎప్పుడూ నెగటివ్ గా స్పందించిన సందర్భాలు లేవు. ఈ ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి తో సచివాలయంలో సమావేశం వెనక పార్టీ మార్పు ఉండొచ్చనే చర్చ నడుస్తుంది. వాస్తవానికి రైతు సమస్యలపై గనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి తరఫున వినతి పత్రాలు అందించాలనుకుంటే.. ఆ పార్టీ శాసనసభ పక్షం హెూదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి పార్టీలోని మిగతా ఎమ్మెల్యేలు అందరికీ సమాచారం ఇవ్వాల్సింది. అలా కాదనుకుంటే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ బహిరంగ లేఖ రాసినా సరిపోయేది. కానీ,ఇక్కడ అలా జరగలేదు. టీ-బీజేపీ శాసనసభా పక్ష హెూదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి మిగతా ఎమ్మెల్యేలందరికీ సమాచారం అందించనట్టు తెలుస్తోంది. అందువల్లే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి ని కలవడం వెనక పార్టీ మార్పే మెయిన్ రీజన్ అయ్యి ఉంటుందనే డిస్కషన్ జరుగుతోంది.

# మరో హామీని తుంగలో తొక్కారు..

**హైదరాబాద్:** వరికి కాంగ్రెస్ ఇస్తామన్న బోనస్.. పెద్ద బోగస్ అని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మరో హామీని తుంగలో తొక్కిందన్నారు. 'వడ్లకు బోనస్ విషయంలో పెద్ద అబద్ధం ఆడారు. వరికి బోనస్ ఇస్తామని చెప్పి గెలిచాక మాట మార్చారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తాము పండించిన పంటను అమ్మకానికి సిద్ధపడి బోనస్ కోసం ఎదురు చూస్తుండగా.. వారందరి ఆశల్ని అడియాసలు చేస్తూ కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని, అదీ వచ్చే సీజన్ నుంచి ఇస్తామని మంత్రులు ప్రకటించడం బాధాకరం. రాష్ట్రంలో దాదాపు 90శాతం దొడ్డు రకం వడ్లనే పండిస్తారు. 10శాతం సాగయ్యే సన్న వడ్లకు మార్కెట్లో మంచి ధర వస్తుంది. సన్న వడ్లకే బోనస్ ఇస్తామనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ సీజన్ నుంచే అన్ని రకాల వడ్లకూ రూ.500 బోనస్ చెల్లించాలి" అని హరీశ్ డిమాండ్ చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు: ఎమ్మెల్యే కూనంనేని



**హైదరాబాద్:** ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గానికి జర గనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిపై పార్టీలో చర్చించి ఈ నిర్ణయం తీసు కున్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో ఇండియా కూట మిలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, సీపీఐ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్ని కల్లో కూడా కూటమిగా పోటీ చేశాయని చెప్పా రు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న అలి యాస్ చింతపండు నవీన్ విజయానికి సీపీఐ శ్రేణులు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు కృషి చేయాలని కూనంనేని కోరారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్:** తెలంగాణ ఏర్పాటై పదేళ్లు పూర్తవుతుండటం, రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం నేపథ్యంలో.. ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. భారీ బహిరంగ సభ నిర్వహించి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీతోపాటు తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న పెద్దలందరినీ పిలిచి సన్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుముతి కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన తీర్మానాన్ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కూడా ఆ సభకు పిలుస్తామని.. ఈ విషయంలో భేషజాలు లేవని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడాదే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించిందని, ఇప్పుడు మళ్లీ నిర్వహిస్తారా?' అని



మీడియా ప్రశ్నించగా.. "తెలంగాణ వచ్చి 10 ఏళ్లు అయింది అప్పుడా? ఇప్పుడు అవుతోందా అన్న విషయం అందరికీ తెలుసు.." అని మంత్రి పొంగులేటి బదులిచ్చారు.

**తడిసిన ధాన్యమంతా కొనుగోలు..:** ఇటీవలి అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి చెప్పారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, మద్దతు ధరకు ఒక్క రూపాయి తగ్గించకుండా తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. విపక్షాల మాయమాటలను నమ్మవద్దని పేర్కొన్నారు. యాసంగిలో పండించిన 36లక్షల టన్నుల ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ సేకరించిందని.. దేశంలో, రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా రైతులకు 3 రోజుల్లోపే చెల్లింపులు చేసిందని చెప్పారు. కాగా.. ఒక్క గింజ తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని, ఎక్కడైనా తరుగు తీస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరా లను వ్యవసాయ శాఖ సమర్పించిందని.. రైతులకు పరి హారం చెల్లించాలని నిర్ణయించామని వివరించారు. రైతు భరోసా పథకం ఎప్పుడు ప్రారంభిస్తారని మీడియా ప్రశ్నిం చగా.. విధివిధానాలను తయారు చేయాల్సి ఉందని చెప్పారు.

**ఆధునిక పాఠశాలలుగా తీర్చిదిద్దుతాం..:** జూన్ 12 నుంచి బడులు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో.. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కమిటీల ఆధ్వర్యంలో నెల రోజుల్లోగా వాటిని ఆధునిక పాఠశాలలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకోసం రూ.600 కోట్లను కేటాయించామని.. అడ్వాన్స్‌గా రూ.120 కోట్లను విడుదల చేశామని తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల్లో ప్రధానోపాధ్యాయులు, స్వశక్తి సంఘాల మహిళలు ఉంటారన్నారు. ఈ అంశంపై మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

# బెంగళూరు రేవ్ పార్టీలో తెలుగు రాష్ట్రాల ప్రముఖులు!

**బెంగళూరు:** బెంగళూరు నగర శివార్లలోని ఓ ఫామ్‌హౌస్ లో ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జరిగిన రేవ్ పార్టీలో బెంగళూరుతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నట్టు అందుతున్న సమాచారం కలకలం రేపుతోంది. పుట్టినరోజు వేడుకల పేరిట ఎలక్ట్రానిక్ సిటీ సింగేనా అగ్రహారలో ఉన్న ఫార్మ్‌హౌస్‌లో ఈ రేవ్ పార్టీ జరిగింది. ఈ మేరకు అందిన పక్కా సమాచారంతో సీసీబీ యాంటీ నార్కోటిక్స్ విభాగం అధికారులు డీసీపీ శ్రీనివాసగౌడ నేతృత్వంలో దాడి చేశారు. మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు సుమారు 100 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 25 మందికి పైగా యువతులున్నారు. ఐదుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

**అదుపులోకి తీసుకున్న వారికి వైద్య పరీక్షలు:** రేవ్‌పార్టీ జరిగినట్లు బెంగళూరు పోలీసులు ధ్రువీకరించారు. అయితే పార్టీలో ప్రముఖులు ఎవరెవరు ఉన్నదీ వెల్లడించలేదు. అదనపు పోలీస్ కమిషనర్ డాక్టర్ చంద్రగుప్తా సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అనంతరం బెంగళూరు పోలీసులు ఒక ప్రకటన సైతం జారీ చేశారు. రేవ్ పార్టీకి సంబందించి ఐదుమందిని అరెస్టు చేశామని, ఎలక్ట్రానిక్ సిటీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. రేవ్‌పార్టీలో పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నామని, రక్తం నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నామని తెలిపారు.

రేవ్‌పార్టీలో 100 మంది ఉన్నారని, డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి తనిఖీలు చేపట్టామని, కొన్ని మాదకద్రవ్యాలు లభించాయని వివరించారు. 'సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ'పేరిట రేవ్ పార్టీ జరిగినట్లు పోలీసులు తమ ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 15.56 గ్రాముల ఎండీఎంఏ, 6.2 గ్రాముల హైడ్రో గంజాయి, కొకైన్, 5 మొబైల్ ఫోన్లు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**నేను నా ఇంట్లోనే ఉన్నా: శ్రీకాంత్**

రేవ్‌పార్టీ ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదు
బెంగళూరు రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ అన్నారు. తానసలు ఆ పార్టీకే వెళ్లలేదని చెప్పారు. ఈ మేరకు వివరణ ఇస్తూ తన ఇంట్లో నుంచే ప్రత్యేకంగా వీడియోను విడుదల చేశారు. 'నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నాను. నేను బెంగళూరు రేవ్ పార్టీకి వెళ్లినట్లు, పోలీసులు అరెస్టు చేశారనే వార్తలతో కొందరు నాకు ఫోన్ చేశారు. నేను కూడా వీడియో క్లిప్స్ చూశా. దయచేసి తప్పుడు కథనాలను నమ్మొద్దు..'అని శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

**హైదరాబాద్‌లోనే చిల్ అవుతున్నా..: సినీ నటి హేమ**

బెంగళూరులో నన్ను అరెస్ట్ చేశారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కానీ నేను హైదరాబాద్‌లోనే ఉన్నా. ఓ ఫామ్‌హౌస్‌లో చిల్ అవుతున్నా. బెంగళూరులో ఎలాంటి పార్టీకి వెళ్లలేదు నన్ను అనవసరంగా ఇందులోకి లాగుతున్నారు. నాపై వస్తున్న వార్తల్లో నిజం లేదు.

# రూ.200 కోట్లు కొట్టేశారు

**సిటీ సివిల్ కోర్టులో ఐపీ దాఖలు చేసిన ప్రియాంక ఫైనాన్స్.. అధిక వడ్డీ ఆశ చూపి రూ.కోట్లు సేకరణ**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు (టీఎస్‌సీబీ) మేనేజర్, ఆమె భర్త, కుమారుడు కలిసి ఏర్పాటు చేసిన ప్రియాంక ఫైనాన్స్ సంస్థ రూ.200 కోట్లు మేర స్వాహా చేసి బిచాణా ఎత్తేసింది. అధిక వడ్డీ పేరుతో అనేక మంది నుంచి డిపాజిట్లు సేకరించి ఐపీ పిటిషన్ దాఖలు చేసింది. బాధితుల ఫిర్యాదుతో సోమ వారం కేసు నమోదు చేసుకున్న నగర నేర పరిశోధన విభాగం (సీసీఎస్) అధికారులు దర్యాప్తు బాధ్యతల్ని సిట్‌కు అప్పగించారు. సోమవారం సీసీఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన బాధితులు తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాకు చెందిన నిమ్మగడ్డ వాణి బాల, నేతాజీ భార్యాభర్తలు. సైదాబాద్‌లో వీళ్లు నివసిస్తుండగా... వాణి బాల ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో విధుల్లో చేరారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది టీఎస్‌సీబీగా మారగా ప్రస్తుతం వాణి బాల మేనేజర్ స్థాయిలో పని చేస్తున్నారు.


**15శాతం వడ్డీ ఇస్తామని చెప్పి..:** దాదాపు 20 ఏళ్ల నుంచి వాణి బాల ఓ పథకం ప్రకారం బ్యాంక్‌కు వచ్చే వినియోగదారులను ఆకర్షిస్తూ వచ్చారు. టీఎస్‌సీబీలో డిపాజిట్ చేస్తే సాలీనా కేవలం 6 నుంచి 7% మాత్రమే వడ్డీ వస్తుందని, అబిడ్స్‌లోని టీఎస్‌సీబీ సమీపంలోనే తన భర్త నేతాజీ నెలకొల్పిన ఫైనాన్స్ సంస్థ ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్‌లో డిపాజిట్ చేస్తే 15శాతం వడ్డీ వస్తుందని నమ్మబలికారు. బ్యాంకు కస్టమర్లతో పాటు సహెూద్యోగులు, స్నేహితులను ఇందులో డిపాజిట్ చేసేలా ప్రేరేపించారు. చాలాకాలం చెల్లింపులు సక్రమంగా జరగడంతో అనేక మంది దృష్టి ఈ ప్రైవేట్ సంస్థపై పడింది. బ్యాంకులో భారీ మొత్తం డిపాజిట్ చేస్తే ప్రతి ఏడాదీ ఐటీ శాఖ వారికి లెక్కలు చూపాలని, తమ సంస్థలో ఆ ఇబ్బంది ఉండదంటూ మరికొందరిని ఆకర్షించారు. డిపాజిట్లుగా సేకరించిన మొత్తంతో ఏం చేస్తున్నారంటూ ఇటీవల కొందరు ప్రియాంక సంస్థ నిర్వాహకులను ప్రశ్నించారు. దీనికి నిర్వాహకులు తమకు జీడీమెట్ల, బెంగళూర్‌లో వ్యాపారాలు, కర్మాగారాలు ఉన్నాయంటూ చెప్పి నమ్మిస్తూ వచ్చారు. దీంతో వీరి వద్ద డిపాజిట్లు పెరిగాయి. గరిష్టంగా రూ.2 కోట్లు వరకు డిపాజిట్ చేసిన వాళ్లూ ఉన్నారు. కాగా, ఆ ఫైనాన్స్ సంస్థలో ఆమె కుమారుడు శ్రీహర్ష కీలకంగా వ్యవహరించాడు.

**ఆర్నెల్లుగా వడ్డీల చెల్లింపుల్లో జాప్యం**

గతేడాది నవంబరు, డిసెంబర్ నుంచి వడ్డీలు చెల్లింపులు సక్రమంగా జరగట్లేదు. అదేమని కొందరు ప్రశ్నించగా... ఎన్నికల సమయం కావడంతో డబ్బుల లావాదేవీలు తగ్గాయని అందుకే వడ్డీలు ఇవ్వడంలో ఆలస్యం అవుతోందంటూ నిర్వాహకులు చెప్పుకొచ్చారు. ఈ నెల 3న ప్రియాంక సంస్థ నిర్వాహకులు సిటీ సివిల్ కోర్టులో దివాలా పిటిషన్ (ఐపీ) దాఖలు చేశారు.

# 6 నెలల్లోనే 12 వేల కోట్ల కొత్త అప్పులు

**కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించిన ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్**




**న్యూఢిల్లీ:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన ఆరునెలల్లోనే రూ.12,905 కోట్లు కొత్త అప్పు చేసిందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన ఆయన.. తెలంగాణ రాష్ట్రానికి సబంధించిన పలు అంశాలను ఆమెకు వివరించా రు. రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితి గరిష్ట స్థాయికి చేరుకుందని, ప్రభుత్వం బడ్జెట్ యేతర రుణాల మీద దృష్టి సారించిందని, బహిరంగ మార్కెట్‌లో రుణాలు సేకరించడానికి సిద్ధమవుతోందని తెలిపారు. కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసి భారీ స్థాయిలో రుణాలని పొందటానికి ప్రయత్నం చేస్తోందని ప్రభాకర్ వివరించారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తాయని, అప్పు లు కట్టడానికి మరిన్ని కొత్త అప్పులు చేయా ల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడం, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ద్వారా కొత్త మార్గదర్శక సూత్రాలు రూపొందించేందుకు ప్రయత్నించాలని కోరారు. రాష్ట్రంలో కనీసం 10 ఎంపీ స్థానాల్లో మెజారిటీతో బీజేపీ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని మంత్రికి ప్రభాకర్ తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జైలు జీవితం గడిపిన బ్లాక్ మెయిలర్

**పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి**
**ప్రశ్నించే గొంతు మండలిలో ఉండాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఖమ్మం సహకారనగర్/ఇల్లెందు/సూపర్‌బజార్ (కొత్తగూడెం):** 'ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు శాసనమండలిలో ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నది. ఇప్పటివరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. జాబ్ కేలండర్ ఇవ్వలేదు. రూ.400 ఉన్న టెట్ ఫీజు రూ.2 వేలు చేసింది. వీటిపై మండలిలో గళం విప్పి గర్జించాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలి" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లెందులో వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనుగుల రాకేష్‌రెడ్డి గోల్డ్‌మెడలిస్ట్ అయితే కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్‌మెయిలర్ అని, 74 రోజులు జైలులో గడిపారని, అలాంటి వ్యక్తి పట్టభద్రుల ప్రతినిధి అవుతాడా అని ప్రశ్నించారు. విద్యావంతులు ఎన్నుకునే వ్యక్తి వారి తరఫున వకాల్తా పుచ్చుకుని వాదించాలన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశంలోని ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని కేటీఆర్ వివరించారు.



రాష్ట్రంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించా మని, 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఎక్కడైనా ఇలా ఇచ్చిఉంటే తాను ఎమ్మెల్యే పద వికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో వెనకబడి.. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోవటంతో గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్ మాయలో పడ్డారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో విజ్ఞులైన పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాల న్నారు. బలమైన ప్రతిపక్షం లేకపోతే సింగరేణిని బీజేపీ, కాంగ్రెస్‌లు అదానీకి అమ్మేస్తా యని ఆరో పించారు. ఆయా సభల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏను గుల రాకేష్ రెడ్డి, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# రేపు అల్పపీడనం!

**రాష్ట్రానికి మూడు రోజులు వర్షసూచన**

**హైదరాబాద్:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 22న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది తొలుత వాయువ్య దిశలో కదిలి ఈ నెల 24వ తేదీ నాటికి మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని సూచించింది. కాగా సోమవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా పసుమాములలో 5.4 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాలతో పాటు హైదరాబాద్ సరిహద్దు జిల్లాల్లో చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. ప్రస్తుతం రాష్ట్రానికి ఆగ్నేయ దిశ నుంచి బలమైన గాలులు వీస్తున్నాయి.

# అవిశ్వాసం నెగ్గలేక... సుదీర్ రెడ్డి అనైతిక రాజకీయాలు!

**తన స్వార్థం కోసం అమర్ సింగ్‌ను ఆడిస్తున్నాడు**

**ఖర్చు పెట్టిన డబ్బుల కోసం అమర్ సింగ్ హైడ్రామా**

**బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి**




వాయిస్ టుడే న్యూస్, మే 20 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పెట్టిన అవిశ్వాసం నెగ్గలేక కాంగ్రెస్ నాయకుడు సుదీర్ రెడ్డి అనైతిక రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ. సుధీర్ రేడ్డి స్వార్థం కోసం అమర్ సింగ్ ను పావుగా వాడుకొని క్యాంపుల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించాడని అన్నారు. అయితే పెట్టిన డబ్బులు బూడిదలో పోసిన కన్నీరు అవుతుందనే ఉద్దేశ్యంతోనే అమర్ సింగ్ హత్యా రాజకియాలకు పాల్పడుతున్నారన్నారు. అతనే తమ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై, మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై సుమారు 25 కార్లలో తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలతో దాడులు చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ క్రమంలోనే ఔటర్ రింగు రోడ్డు పై అమర్ సింగ్ తీసుకువచ్చిన ప్రైవేటు గూండాలు, కొందరు కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యాలపై పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉండటంతో హస్పిటల్ పేరుతో హైడ్రామా చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. సుదీర్ రెడ్డి కనుసన్నల్లో జరుగుతున్న ఈ వ్యవహారంలో అమర్ సింగ్ బలి పశువు అవుతాడని రఘువర్ధన్ జోస్యం చెప్పారు.



**గెలవ లేక గోల పెడుతున్నారు..!**

మేయర్ వెంకట్ రెడ్డి మున్సిపల్ చట్టం నిబంధనలకు లోబడి తన బలంను నిరూపించు కునేందుకు తానే అవిశ్వాసం పెట్టారని, జూన్ 5వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ తేదీ ఇవ్వడంతో ఎలాగు గెలవం అనే కాంగ్రెస్ నాయకులు గోల చేస్తున్నారని రఘు వర్ధన్ రెడ్డి మండి పడ్డారు. సుదీర్ రెడ్డి ప్రలోభాలకు లొంగక పోవడంతో మా నాయకుడు వెంకట్ రెడ్డితో పాటు అతనికి మద్దతుగా ఉన్న కార్పోరేటర్లపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అమర్ సింగ్ అండ్ కాంగ్రెస్ పెయిడ్ గ్యాంగ్ ఔటర్ రింగు రోడ్డుపై చేసిన హంగామా అంతా సీసీ టీవీ కెమెరాలతో దొరుకుతుందో అని ముందే వెళ్లి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో మేయర్ మరియు ఆయనకు మద్దతుగా ఉన్న కార్పొరేటర్ల పై తననే కిడ్నప్ చేయాలని ప్రయత్నించారు. అని పిర్యాదు చేయడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందన్నారు.

**ఘట్ కేసర్ పోలీసులకు ఫిర్యాదు..!**

సోమవారం రాత్రి 7.30 నిలకు బిఆర్ఎస్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ల పై దాడి మరియు కిడ్నప్ ప్రయత్నం సంఘటనపై సోమవారం ఘట్కేసర్ పోలిస్ స్టేషన్‌లో పీర్జాదిగూడా కార్పొరేషన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సదరు అమర్సింగ్ మరియు అతని అనుచరుల పైన పిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దాడులు చేసి ప్రలోభాలకు గురించే, బెదిరించి గద్దెనెక్కాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో ప్రజలే బుద్ధి చెబుతారు. కొందరి కాంగ్రెస్ పెద్దల చేతిలో పావుగా మారి అమర్ సింగ్ తన రాజకీయ భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నాడన్నారు. విలేకరుల సమావేశంలో డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు, కిరణ్, యాసారం శ్రీనివాస్, జోగి రెడ్డి,యూత్ అధ్యక్షులు ఫైళ్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోరంజన్ రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.



## రేగ్యులరైస్ చేయాలనీ ఓయులో అన్ని యూనివర్సిటీల కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ ఆందోళన

సికింద్రాబాద్, మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): గత పాలకులు, బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంటాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి మోసం చేశాయని అలాగే ఓయూ విసి రవీందర్ యాదవ్ అనేక అక్రమాలకు పాల్పడుతూ కాంటాక్ట్ ఉద్యోగులకు అన్యాయం చేశారని, తమని వెంటనే రెగ్యులరైస్ చేయాలనీ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సోమవారం రోజు ఆందోళన చేపట్టారు. గత 25 నుండి 30 సంవత్సరాలు గా యూనివర్సిటీలలో తక్కువ వేతనాలతో పనిచేస్తూ కుటుంబాలను పోషన లో ఇబ్బందులకు ఎదుర్కొంటుంటే, ఓయూ విసి కాంటాక్ట్ ఎంప్లాయిస్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ అన్యాయం చేశారని అన్నారు. ప్రభుత్వం 30% పిఆర్సి ఇవ్వాలని ఆదేశిస్తే ఆ ఆదేశాల్ని సైతం విసి రవీందర్ యాదవ్ తుంగలో తొక్కారని, 2013 నుండి అప్పటి వైస్ ఛాన్సర్ లు కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రతి సంవత్సరానికి 1500 రూపాయలు ఇంక్రిమెంటు చెల్లిస్తూ వుంటే 2023 నుంచి 1500 రూపాయలు ఇంక్రిమెంట్ కూడా వీసి రవీందర్ యాదవ్ ఆపేసారని, మా కుటుంబాల పొట్టలు కొడుతున్నారని అన్నారు. ఈపీఎఫ్ డబ్బులు కూడా ఇవ్వకుండా కోర్టుల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తు ఉద్యోగులకు భారీ నష్టం చేస్తున్నారని ఇలాంటి వీసీ లను పాలనాపరమైన పోస్టులో నియమించకూడదని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ లలో నీ ఖాళీలను, ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులతో పర్మినెంట్ చేయకుండా 375 పోస్టుల్ని టిఎస్పిఎస్సి కి లోపాయకారి ఒప్పందం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పచెప్పి యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని పూర్తిగా కాల రాయడం జరిగిందని, ఇలాంటి ఎన్నో ఉద్యోగ వ్యతిరేక కార్యక్రమాల కు రవీందర్ యాదవ్ పాల్పడ్డారని, అక్రమాల కూ పాల్పడ్డారని వెంటనే ప్రభుత్వం విసి పై విచారణ చేపట్టాలని యూనివర్సిటీ వాతావరణాన్ని కలుషితం కాకుండా మంచి పాలన అందించే వారిని వీసీ పదవి లో నియమించాలని, నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రిగ్యులరైస్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సూర్యచందర్, జేఏసీ వైస్ చైర్మన్ అడ్ల అంజయ్య, కన్వీనర్ డాక్టర్ వీరేశం, కో కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, ప్రెసిడెంట్ కట్టా వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్ చేతన్ ,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు గగన్ దీప్ సింగ్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్**




సికింద్రాబాద్, మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు గగన్ దీప్ సింగ్ ను హత్య చేసిన నిందితులను తక్షణమే శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గగన్ దీప్ సింగ్ పై దాడి జరిగి 19 రోజులు గడుస్తున్న రాజస్థాన్ పోలీసులు ఇంతవరకు నిందితులను అదుపులోకి తీసుకోకపోవటం దారుణం అన్నారు.గగన్ దీప్ సింగ్ హత్యను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. రాజస్థాన్ రాష్ట్రంలో మే 1వ తేదీన గగన్ దీప్ సింగ్ పై హత్యాయత్నం జరిగిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మే 15వ తేదీన మరణించాడని గుర్తు చేశారు. దాడి జరిగి 19 రోజులు గడుస్తున్న రాజస్థాన్ పోలీసులు నిందుతులను ఇంకా అరెస్టు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి, రెహమాన్ ,ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి నెల్లి సత్య, రాష్ట్ర నాయకులు ఎండీ అన్వర్ , వంశీ, హరీష్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మారథాన్ రన్నర్ చిన పాక స్వామికి చోటు



సికింద్రాబాద్, మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మారథాన్ రన్నర్ బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ అయిన చిన పాక స్వామికి అవార్డు అచీవర్ 2024 పేరిట తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారు. ఈ మేరకు లాలాపేట లోని రైల్వే ఇన్స్టిట్యూట్లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చింతపట్ల వెంకటాచారి, సినిమా డైరెక్టర్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణ చేతుల మీదుగా చిన పాక స్వామి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డును అందుకున్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ ఈ అవార్డ్స్ అందుకోవడం వల్ల తనలో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా యోగా వాకింగ్ రన్నింగ్ చేయాలని సూచించారు.



## దాడులు,కిడ్నాప్ల సంస్కృతి బీఅర్ఎస్ పార్టీదే

**పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

వాయిస్ టుడే న్యూస్, మే 20 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘాట్కేసర్ టోల్ గేట్ వద్ద ఫిర్జాదిగూడ బీ.అర్.ఎస్ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేశారని తమ పార్టీ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఫిర్జదిగూడ కార్పొరేషన్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అమర్ సింగ్ పై ఘాట్కేసర్ టోల్ గేట్ వద్ద కొందరు బీ.అర్.ఎస్ పార్టీ నాయకులు దాడి చేశారని, దొంగే దొంగ అన్నట్లుగా బీ.అర్.ఎస్ పార్టీ నాయకులు మా కాంగ్రెస్ పార్టీ పై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీనికి బీ.అర్.ఎస్ పార్టీ నాయకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హెచ్చరించారు,కబ్జాలు,దాడులు,క్రిమినల్ కేసుల సంస్కృతి మేయర్ జక్క వెంకట్ రెడ్డికే వర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి అన్నారు,పోలీసు ఉన్నతాధికారులు ఈ అంశంలో స్పందించి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అమర్ సింగ్ పై దాడి చేసి,పార్టీ పై దృష్ప్రచరం చేస్తున్న వారి పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,ఇదే అంశం పై ఘాట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని కాంగ్రెస్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, అధ్యక్షులు తుంగతుర్తి రవి తెలిపారు.



## అభివృద్ధే లక్ష్యం: మేయర్ శాంతి

**ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**

మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) మే 20: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తలు స్పష్టం చేశారు రాంకీ సంస్థ యాజమాన్యం ద్వారా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు రావలసిన సి ఎస్ ఆర్ నిధుల విషయమై సోమవారం రాంకీ సంస్థ యాజమాన్యంతో సమావేశమై చర్చించినట్లు మేయర్ శాంతి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త లు తెలిపారు ఈ సందర్భంగా రామ్ కి సంస్థ యాజమాన్యం సానుకూలంగా స్పందించి జవహర్ నగర్ అభివృద్ధి విషయంలో తాము ఎప్పుడు కట్టుబడి ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ సి ఎస్ ఆర్ నిధుల విషయమై జూన్ 7వ తారీకు తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ తో పాటు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి అందరి సలహాలు సూచనలు తీసుకొని తదుపరి రాంకీ సంస్థ యాజమాన్యంతో మరోసారి సమావేశం కానున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త కార్పొరేటర్ లు మేక లలిత యాదవ్ కుతాడి సాయి గొడుగు వేణు బల్లి రోజా శ్రీనివాస్ నాగరాణి వెంకటేష్ బింగి లావణ్య సతీష్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి శారద మనోహర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..



## రోడ్డుపై ఆక్రమణలు తొలగించిన మున్సిపల్ సిబ్బంది

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 20) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిల్ల పరిధిలోని రోడ్డుని ఆక్రమించుకొని వీధి వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న సముదాయాలను సోమవారం కుత్బుల్లాపూర్ ఏసిపి సాయిబాబా, గాజులరామారం ఏసిపి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పలుచోట్ల హోర్డింగ్లను, బోర్డులను, రోడ్డు ని ఆక్రమించి వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నరేష్, నాక్ ఇంజనీర్లు, చైనమెన్లు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి దేవతల కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 20) : మేడ్చల్ శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహొత్సవం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ శ్రీ బీరప్ప ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరూ పై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 21 మే, 2024



## అవార్డు మరింత బాధ్యత పెంచింది

### తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్

సికింద్రాబాద్, మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ఇచ్చే పురస్కారం అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో మంజునాథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరై చెరుకు రామచందర్ చేసిన సేవలను గుర్తించి నంది అవార్డుతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజునాథ ఫౌండేషన్ అధ్యక్షురాలు మంజుల గౌడ్, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.



## అపార్ట్మెంట్ వాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మే 20(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వోల్గా ఫ్రైడ్ అపార్ట్మెంట్స్, భాస్కర ప్యాలస్, శ్రీదేవి రెసిడెన్సీ, తీక్షా రెసిడెన్సీ, బాబు రెసిడెన్సీ, శ్రీ కృష్ణ నివాస్ అపార్ట్మెంట్ వాసులు పలు సమస్యలను పరిష్కరించి చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని, వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ సైజ్ పరిమాణం చిన్నదిగా ఉండటం వలన తరుచుగా డ్రైనేజి పొంగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా త్వరలోనే పైప్ లైన్ పరిమాణం పెద్ద సైజ్ లోవేసి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కారానికి సత్వరమే చేపట్టేలా ప్రణాలికలు చేపట్టాలని, డ్రైనేజీ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలిపారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## సెట్ పరీక్ష ఫీజును తగ్గించి స్థానిక భాషలో ఎగ్జామ్ నిర్వహించాలని ఏబీవీపీ వినతి పత్రం

సికింద్రాబాద్, మే 20(వాయిస్ టుడే ప్రతినిధి): టీఎస్ సెట్ పరీక్ష ఫీజును తగ్గించి స్థానిక భాషలో ఎగ్జామ్ నిర్వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏబీవీపీ నాయకులు సోమవారం టీఎస్ సెట్ కన్వీనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపి నాయకులు మాట్లాడుతూ సెట్ ఎగ్జామ్ స్థానిక భాషలో నిర్వహించ కపోవడం వలన చాలామంది విద్యార్థులు జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణత సాధించక నష్టపోతున్నారని వాపోయారు. దీని దృష్టిలో ఉంచుకొని స్థానిక భాషలో సైతం ఎగ్జామ్ కండక్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఫోక్ ఆర్ట్స్, థియేటర్ ఆర్ట్స్ మొదలగు కోర్సులకు సైతం ఎగ్జామ్ కండక్ట్ చేయాలని కోరారు. కన్వీనర్ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వి తేజ, స్టేట్ అల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కమల్ సురేష్ , స్టేట్ శోధ్ కన్వీనర్ శ్రీధర్, కైలాసం, ప్రశాంత్, దృహాన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్సలర్, డైరెక్టర్‌ల పదవుల్లో 50% బి.సీలను నియమించాలి

### జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ యాదవ్



సికింద్రాబాద్ మే 20 వాయిస్ టుడే ప్రతినిధి): త్వరలో నియమించే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లో డైరెక్టర్లో 50% బి.సీలను నియమించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ యాదవ్ డిమాండ్ చేశారు.జరిగిన జాతీయ బీసీ సంఘం సమావేశానికి రాజేశ్వర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించబోయే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లో డైరెక్టర్లో 50% బి.సిలను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు.వి.సీ ల నియామకాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలనీ కోరారు.,ఈ విషయమై రేవంత్ రెడ్డి ని కలుస్తామని,ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి 50% బీసీలను నియమిస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సమావేశం లో కార్యదర్శి హేమంత్,అడ్వైసర్ బాలరాజ్ గౌడ్,బిక్షపతి,వేంకటాద్రి, రఘు చారి తదితరులు పాల్గొన్నారు.

# రైళ్ల భద్రత మరియు సమయపాలన విధి విధానాలు కచ్చితంగా పాటించాలి






## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఆదేశం

సికింద్రాబాద్ మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): సమయపాలన మరియు భద్రతను నిర్ధారించడానికి రైలు కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించడానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు అవసరమని సికింద్రాబాద్ లోని రైల్ నిలయం లో నిర్వహించిన (వీడియో కాన్ఫరెన్స్) సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ చెప్పారు. జోన్‌లో రైలు రాకపోకల భద్రతపై సమీక్షించారు. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతకు సంబందించిన విధివిధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు , పర్మినెంట్ వే మెయింటెనెన్స్ సిబ్బంది, రన్నింగ్ సిబ్బందిని క్రమం తప్పకుండా భద్రతపై కౌన్సిల్ నిర్వహించాలని ఆయన సూచించారు. పని ప్రదేశాలలో భద్రతా అవసరాలను తప్పకుండా పాటించేలా తరచుగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇంజినీరింగ్, మెకానికల్ మరియు సిగ్నలింగ్ పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతపై సమీక్ష నిర్వహించారు. ప్రయాణీకుల భద్రతకు సంబందించిన పొగను గుర్తించే సాధనాలు మరియు అగ్ని మాపక పరికరాలు మొదలగు వస్తువుల యొక్క నిల్వలను అవసరం మేరకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైలు సమయపాలన పై చర్చించారు సమయపాలనను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ట్రాక్,సిగ్నల్ మెయింటెనెన్స్ మొదలైన వాటికి సంబంధించిన నిర్వహణ పనులు చేపట్టే ముందు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు సూచించారు. వేగ పరిమితుల విధింపు పై రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపరచడానికి అవసరమగు చోట వాటిని విధించి అలాగే అవసరమగు ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. జోన్‌లోని ఎఫ్ఓబి (ఫుట్ ఓవర్ బ్రిడ్జ్)ల నిర్వహణ వంటి ప్రయాణీకుల సౌకర్యాలపై సమీక్షించారు. నిర్వహణలో నున్న ఎఫ్ఓబీ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సరైన శీతలీకరణ ఉండేలా అన్ని రైళ్ల లోని ఏసీ కోచ్ లను నిశితంగా పర్యవేక్షించాలని. మార్గ మధ్యము లో ఏసీ కోచ్ లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, సాంకేతిక లోపం వల్ల ఏదైనా చిన్న చిన్న వైఫల్యాలు సంభవించి నట్లయితే వాటిని వెనువెంటనే యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ ఆర్. ధనంజయు లు తోపాటు మొత్తం 6 డివిజన్లు సికింద్రాబాద్ , హైదరాబాద్ , విజయవాడ , గుంతకల్లు , గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి. ఆర్. ఏం లు ) మరియు రైల్వే అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## వాస్తవాలను వక్రీక్రరించి అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

### బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు అంబటి సునీల్ కుమార్



కూకట్ పల్లి : మే 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పారిశ్రామిక వాడలోని బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రతి రోజు పరిశ్రమల అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నుండి రాష్ట్ర మంత్రుల వరకు అందరితో కలిసి బాలానగర్ పరిశ్రమల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నానని మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్అధ్యక్షులు అంబటి సునీల్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈమేరకు తనపై వస్తున్న అవాస్తవాలపై విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని అంబటి సునీల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత ఏడు సంవత్సరాల నుండి బాలానగర్ మైక్రో ఇండస్ట్రీస్ లో ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులందరితో కలిసి ప్రతి విషయంలో అందరి అభిప్రాయాల మేరకు బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కొరకు కలిసికట్టుగా కృషి చేశామని, ఏ విషయం ఎవరికి చెప్పకుండా తన సొంత నిర్ణయంతో ఎలాంటి పని చేయలేదని అంబటి సునీల్ తెలిపారు. కాగా తాను చేస్తున్న అభివృద్ధిని చూసి కొందరు చూడలేక తనపై ఓర్వలేక గుడ్డ కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని, దానికి కమిటీలో ఉన్న మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ప్రోత్సహించడం బాధాకర మైన విషయమని తెలిపారు. కమిటీ సభ్యులను కాదని తాను ఎలాంటి సొంత నిర్ణయం తీసుకోలేదని, సభ్యులను వ్యతిరేకించి తాను సొంతంగా ఏంచేసినా కమిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం లేకుండా ఉన్నట్లయితే వాళ్ళు చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానే కానీ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోనని అధ్యక్షులు సునీల్ అన్నారు. బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రీస్ పేరుతో కొన్ని యూట్యూబ్ ఛానల్లో, తన ఫోటోను సైతం చిత్రీకరించి తన పరువు ప్రతిష్టకు బంగం కలిగించే విధంగా అవమానిస్తున్నారని, చేతిలో ఒక యూట్యూబ్ ఛానల్ ను అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినట్టు వార్తని రాసి, ఇతరుల పరువును భంగం చేసినట్లయితే ఎవరికైనా ఇబ్బంది ఏర్పడుతుందని, నిజాలు తెలుసుకుని వార్తలు రాయాలని, కోట్లాది రూపాయల కుంభకోణమని తనపైన అబండాలు వేసిన యూట్యూబ్ ఛానల్ పై బాలానగర్ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు అంబటి సునీల్ సంబందిత అధికారులను కోరారు.




## నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ షెడ్యూల్‌ను ప్రకటించిన అసోసియేషన్

### నేషనల్ గేమ్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి : మే 20(వాయిస్ టుడే) జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 -25 ఈవెంట్‌ను నిర్వహించేందుకు తెలంగాణకు అవకాశం కల్పించిన త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ షెడ్యూల్ ను ప్రకటించారు. ఈ మేరకు త్రోబాల్ చైర్మన్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చీఫ్ ప్యాట్రన్ అమీర్ అలీ ఖాన్, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, నేషనల్ గేమ్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కోశాధికారి జమీల్, జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, చిత్ర షెనోయ్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ జూన్ 6 నుండి జూన్ 8, 2024 వరకు హైదరాబాద్‌లో గొప్ప ఈవెంట్‌ను నిర్వహించేందుకు తెలంగాణకు అవకాశం కల్పించిన త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు సన్నాహకంగా ఎంపిక బృందం తెలంగాణ త్రోబాల్ జట్టును మే 25, 2024న ఉదయం 10 గంటల నుండి హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఎంపిక చేస్తుందని, ఆసక్తిగల క్రీడాకారులు రావాలని సూచించారు. ఈ ఛాంపియన్‌షిప్‌ను స్మారక విజయంగా పాల్గొనే వారికి మరియు ప్రేక్షకులందరికీ మరపురాని అనుభూతిని అందించాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జీవితంలో తల్లి పాత్ర చాలా గొప్పది

### అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే
### మాటలకు అందనిది అమ్మ ప్రేమ
### ఘనంగా మదర్స్ డే సెలబ్రేషన్స్



సికింద్రాబాద్ మే 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి పాత్ర చాలా గొప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. తల్లే పిల్లలకు దిక్సూచి రూపం దైవమని అన్నారు. మర్రి కృష్ణారెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్, తార్నాక సీనియర్ సిటిజన్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం తార్నాకలోని మర్రి కృష్ణ హాల్లో మదర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. కొత్తపల్లి కృష్ణారెడ్డి అధ్యక్షతన ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ మన్నే నాగమల్లేశ్వరి, తోటకూర చంద్రమౌళి, సీతారామయ్య, అడుసుమిల్లి చెట్టి వీరయ్య, కాట్రగడ్డ నరేందర్, బుజ్జి పాపయ్య, దేవినేని రాధాకృష్ణ నేతృతంలో జరిగిన సెలబ్రేషన్ లో ముఖ్య అతిథులుగా మాజీ సీఎం మరి కృష్ణారెడ్డి కూతురు వసుదాదేవి, ప్రముఖ ప్రవచనకర్త అనంతలక్ష్మి, సమతా రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా...జీవితంలో తల్లుల పాత్రను కొనియాడుతూ తల్లులను ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ గురించి ఎంత చెప్పినా ఇంకా మిగిలిపోతుంది అమ్మ ప్రేమ అని అన్నారు. మాటలకు అందని అమ్మ ప్రేమ కడుపులో నలుసు పడిన నాటి నుంచి నవ మాసాల వరకు ఎన్నో సంఘటనలు ఎదుర్కొని ప్రపంచాన్ని చూపించడం అమ్మ గొప్పతనం అని తెలిపారు. మన భారతీయ సమాజం సైతం మాతృదేవోభవ పితృదేవోభవ అంటూ అమ్మకే అగ్ర తాంబూలం ఇచ్చిందని ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా ఏ దేశంలో నైనా సంస్కృతిలు మారవచ్చు కానీ అమ్మ ప్రేమ మారదన్నారు. మనకు జన్మనివ్వడమే కాకుండా సమాజ నిర్మాణానికి దోహదపడిన అమ్మ మహిళను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. చిన్నపిల్లల సైతం ఆటల పోటీల్లో పోటీతత్వం కనిపించగా తల్లులు వారిని ఎంకరేజ్ చేయడం కనిపించింది.

# ఉచితమన్నారు.. ఎక్కించుకోరు!

## ఆర్టీసీ బస్సు అపనందుకు మహిళల నిరసన..

## ఉచిత బస్సు పథకంపై మహిళల ఆగ్రహం...



రుద్రంగి, మే20, వాయిస్ టుడే ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంపై మహిళల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. బస్సుల్లో మహిళలందరికి ఉచిత ప్రయాణమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడం లేదని, ఆర్టీసీ సిబ్బంది నుంచి తమకు సరైన గౌరవం లభించడంలేదని ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రలోని కొత్తపేట బస్టాండ్ వద్ద బస్సులు ఆపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. కోరుట్ల డిపో నుంచి వేములవాడకు ప్రతి 25.నిమిషాలకు వచ్చే బస్సులు ఇప్పుడు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న బస్సులు అపకపోవడంతో మహాలక్ష్మి పథకంతో పాటు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అక్కడే ఉన్న బీఆర్ యస్ పార్టీ నాయకులు, ఎంపీపీ గంగం స్వరూప మహిళల సమస్యను అడిగి తెలుసుకున్నారు. బస్సు అపినప్పటి కి బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయనిస్తున్నారని, అలా ప్రయనించడం ప్రమాదకరంమని అన్నారు. మహిళలు మాట్లాడుతూ... తమనే గంటల తరబడి రోడ్లమీద నిలబెడుతున్నారని మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో తమకు ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు గౌరవం ఇవ్వడం లేదంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేట స్టేజ్ వద్ద డ్రైవర్లు బస్సులు కూడా ఆపడం లేదని, ఇలాగైతే తాము గమ్యస్థానాలకు చేరేది ఎప్పుడు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మహిళలు ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.



## రైతాంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి...

### తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ శ్రేణులు

కరీంనగర్ మే 20(వాయిస్ టుడే )అకాల వర్షాల తాకిడితో నష్టపోయిన రైతుల సమస్యలతో పాటుగా పలు నష్టాల విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భాధితులకు న్యాయం చేయాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ కోడెం కనకయ్య కు వినతిపత్రం ఇచ్చారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపుమేరకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేసే కార్యక్రమాలలో భాగంగా సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి నాయకులతో తహసీల్దార్ ను కలిశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంకా కొనుగోళ్లు పూర్తి కాలేదని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి బోనస్ 500 లు ఇస్తామన్నటువంటి హామీ ఏదని ప్రశ్నించారు.తరుగు, తాలు తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.గతంలో వచ్చిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు 10 వేల చొప్పున ఇస్తామన్నటువంటి పరిహారం ఇంకా ఇవ్వలేదని ఆరోపించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భాధితులకు అండగా ఉండే విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,మామిడి రాజు,వేల్పుల అనిల్,రామిడి మహేందర్ రెడ్డి,పసుపుల రాజమల్లు తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## సమస్యలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.20 పాలమూరు /జిల్లా సోమవారం పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ కి ఫిర్యాదు చేశారు , వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సోమవారం మొత్తం 9 దరఖాస్తులు వచ్చాయి సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు.

## ఐఐటీ, జెఇఇ-2024 బి. ఆర్క్. బి.ప్లానింగ్ ఫలితాలలో "అల్ఫోర్స్" కు అద్భుత ర్యాంకులు







కరీంనగర్ మే 20(వాయిస్ టుడే )సోమవారం ప్రకటించబడిన ఐఐటీ జెఇఇ 2024 బి.ఆర్క్ బి. ప్లానింగ్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను. వినాయక్ గుగులోత్ బి.ఆర్క్ లో 403 వ ర్యాంకు, బి.ప్లానింగ్లో 375 వ ర్యాంకు సాధించాడు. బి. ఆర్క్ లో కె.హర్షితరెడ్డి 535, వై.శివమణి 936, ఏ. మౌనిక 1239, టి. పూజిత 1359, ఐ. యోషిత 2096, సి. అర్షిత 2439, ఎస్. సాయిప్రసన్న 2511, అర్. మణిశ్రీ 3516 వ ర్యాంకు సాధించగా కె. శ్రేష్ట బి.ఆర్క్ లో 4292 ర్యాంకు, బి. ప్లానింగ్ లో 2498 వ ర్యాంకు సాధించింది. పోటీ పరీక్షలలో మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిస్తున్నారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేశారు. జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మన స్పూర్తిగా అభినందించారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఔదార్యం

వరంగల్ మే 20 (వాయిస్ టుడే) వరంగల్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి శ్రీనివాస్ గత సంవత్సరం స్వర్గస్తులు అయినారు. సోమవారం నాడు వారి కుటుంబానికి తెలంగాణ అల్ –టూ విల్లర్ మెకానిక్ వెల్పర్ సొసైటీ తరపున 80 వేల రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు తోడేటి బాబు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో మెకానిక్‌లు అందరము కలిసి మెలిసి ఉండి కష్టాల్లో ఉన్న మెకానిక్ కుటుంబనికి సహాయం చేసిన తోటి మెకానిక్ సోదరులందరికి మెకానిక్ వెల్పర్ సొసైటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జాఫర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. చెలిమల్ల చంద్రమౌళి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బిల్లా రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎండి అంకుష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టేముక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మేజర్ శిక్షణ పూర్తి చేసిన వివేకానంద కళాశాల ఎన్సిసి అధికారిణి

కరీంనగర్ టౌన్, మే 20 ( వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్సిసి అధికారిగా కామర్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న క్యాప్టెన్ కె కిరణ్ జ్యోతి మేజర్ శిక్షణ పూర్తి చేసుకొని మేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆమెను కళాశాలలో ఘనంగా సన్మానించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిఇచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదలతో పనిచేస్తే సాధించలేనిది ఏమీ లేదని మేజర్ గా పదోన్నతి పొందిన కెప్టెన్ కిరణ్ జ్యోతి నిరూపించారు అని తెలిపారు. గత నెల 15 ఏప్రిల్ నుండి ఈ నెల మే 5 వరకు గ్వాలియర్ లో జరిగిన మేజర్ శిక్షణను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. అలాగే 9 ఎ బెటాలియన్ లో మొదటి మహిళా మేజర్ అధికారిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేజర్ కిరణ్ జ్యోతి మాట్లాడుతూ ఈ శిక్షణలో తను యోగా, కావాతూ, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్ వంటి అంశాలపై తర్ఫీదు పొందినట్లు వివరించారు అంతేకాకుండా తన పదోన్నతి శిక్షణ పూర్తి చేసుకోవడానికి సహకరించిన కళాశాల యజమాన్యానికి, 9వ తెలంగాణ బెటాలియన్ అధికారులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి ఆగ%శీ%రావు, ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, ఏవో బి శ్రవణ్ కుమార్, ఏ సి ఓ బి సంపత్ కుమార్, రామేశ్వరరావు, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. సాగర్ వివిధ విభాగ అధిపతులు అధ్యాపకులు మరియు ఎన్సిసి క్యాడట్స్ అభినందనలు తెలిపారు.

## మున్నూరుకాపు సంఘం తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చిరంజి తిరుపతి పటేల్ నియామకం



కరీంనగర్ టౌన్, మే 20 ( వాయిస్ టుడే): మున్నూరుకాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో మండల అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి నిర్ణయం మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ బావు పేట గ్రామానికి చెందిన చిరంజి తిరుపతి పటేల్ ను కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరంజి తిరుపతి మాట్లాడుతూ మున్నూరు కాపు కుల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ కుమార్ కు, మరియు కుల బాంధావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ మండలాధ్యక్షులు జిల్లా బాడీ సభ్యులు పాల్గొన్నారు.

## మరో కొండగట్టుగా విరాజిల్లుతున్న పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం

### పెద్ద ఎత్తున భక్తుల రాకతో కాషాయమైన ఆలయం

### దిన దిన అభివృద్ధి చెందుతున్న ఆలయం

### ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలంటున్న ఆలయ ధర్మకర్తలు



చిగురుమామిడి (వాయిస్ టుడే) : కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా సోమవారం హనుమాన్ ఏకాదశ మండల దీక్షాపరులు అధిక సంఖ్యలో విచ్చేసి మాలా దీక్ష స్వీకరించినారు.దాదాపు 500పై చిలుకు హనుమాన్ భక్తులు మాలా దీక్ష స్వీకరించెందుకు రావడంతో ఆలయం కాషాయమైంది.ఆలయ పరిసరాలు ఎటు చూసినా హనుమాన్ భక్తులతో కిటికీలాడుతూ మరో కొండగట్టును తలపించింది.కరీంనగర్,వరంగల్, సిద్దిపేట ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుండడంతో ఆలయం వేగంగా దినదిన అభివృద్ధి చెందుతుంది. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన సాగుతుందని,ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని తోచిన సహాయం అందజేయాలని ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు. ఆలయంలో ప్రతిరోజు స్వాములకు బిక్షను సైతం ఏర్పాటు చేస్తున్నారు.

## "మే"పుష్పం వికసించింది



తొర్రూరు, మే 20 వాయిస్ టుడే : ఏడాదికోసారి మే నెలలో మాత్రమే పూసే మే పుష్పం తొర్రూరు మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పరాంకుశం రఘు నారాయణ ఇంట్లోఈ పూవు పూసింది. ఓ బంతి ఆకారంలో గుబురుగా వుండే, ఆకర్షణీయమైన రంగులో ఉన్న ఈ మే పుష్పాన్ని కాలనీవాసులు చూసి ఆనందంలో మునిగిపోయారు.


# తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి

**ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్**

**రైతు భరోసా పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎకరానికి 20 వేలు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి**

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన బీజేపీ శ్రేణులు**



రుద్రంగి, మే20, వాయిస్ టుడే ప్రతినిధి: అకాల వర్షాల తాకిడితో నష్టపోయిన రైతుల సమస్యలతో పాటుగా పలు నష్టాల విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భాధితులకు న్యాయం చేయాలని రుద్రంగి మండల బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ సమక్షంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపుమేరకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేసే కార్యక్రమాలలో భాగంగా సోమవారం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ సమక్షంలో బిజెపి నాయకులతో తహసీల్దార్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వడగండ్ల వర్షాల వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటే అధికారులు,ప్రభుత్వం రైతుల పట్ల శ్రద్దా లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది,కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రైతు భరోసా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం తక్షణమే ఇవ్వాలి, లారీల కొరత లేకుండా చూడాలి,వంద రోజులలోపు 2 లక్షల రుణమాఫీ చేస్తా అని ఇప్పటివరకు చేయలేదు వెంటనే దీన్ని అమలుపరచాలని అన్నారు. రైతు భరోసా కింద ఒక ఎకరాకు 15000 ఇస్తామని,రైతు కూలీలకు 12000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఇవ్వలేదు దీనిని వెంటనే అమలుపరచాలి,క్వింటాల్ కి 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు దాన్ని అమలుపరచలేదు వెంటనే అమలు చేయాలి,కొనుగోళ్లు వేగవంతం చేసి తరుగు తీయకుండా కొనుగోలు చేయాలి, పసలు బీమా పథకం అమలు అయ్యేటట్టు చేయాలి,ఎండిపోతున్న పంటలకు సాగునూరు అందేలా ఏర్పాట్లు చేయాలి,రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందేటట్టు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహార ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,అల్లూరి రవీందర్ రెడ్డి, బోయినీ రాజు,మీసాల రవీందర్,మోతే నితిన్,పడాల నరేష్, కర్ణవత్తుల వేణు,బొబ్బిలి గణేష్,మెల్ల బాల్ రెడ్డి,మోతే నితిన్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 21 మే, 2024



# గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు ఇవ్వకుంటే ఆందోళన

తొర్రూరు , మే 20 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13000 గ్రామపంచాయతీలలో 60 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని వారికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు అనుబంధం )రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూరులో స్థానిక ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కి గత ఐదు ఆరు నెలలుగా జీతాలు రాని గ్రామపంచాయతీ సిబ్బంది వేతలు బాధలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.గ్రామాలలో కోట్లాదిమంది ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించటం లేదా అని అన్నారు. అత్యధిక వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ జీతాలకు అతి ఎక్కువ కష్టపడుతున్న జిపి సిబ్బంది సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు.కొన్ని జీపీలలో సంవత్సర కాలంగా మరికొన్ని జిపీలలో ఐదారు నెలలుగా వేతనాల బకాయిలతో కార్మికులు అర్థాకలితో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిపి కార్మికులు అత్యధిక మంది దళిత గిరిజన అట్టడుగు వర్గాల లేనని వారి బాగోగులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తే ఐక్యంగా పోరాటం తప్పదని అన్నారు. మీ ఎన్నికలు సరే మా జీతాల మాటేమిటి అని రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. ఎన్నికల కోడ్ కు సంబంధం లేకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే ఐక్య పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. కనీస వేతనం 26,000 నిర్ణయించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి మల్టీపర్పస్ వర్కర్ జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడిన మీకు మండల అధ్యక్షుడు గుండాల సోమనసయ్య మండల ఉపాధ్యక్షుడు పగిడి పాల ప్రమోద్, మండల నాయకులు బాదావత్ రాజేందర్, మాలోత్ యాకన్న,జాటోతు దేవేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల




వరంగల్ (వాయిస్ టుడే) మే 20: తెలంగాణ ఈ–సెట్ (తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి ఈ–సెట్ ఫలితాలను విడుదల చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరేందుకు ఈసెట్ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల 330 మంది విద్యార్థులు ఈ సెట్ రాయగా.. వారిలో 22 వేల 365 మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లు లింబాద్రి వెల్లడించారు. తెలంగాణ ఈ సెట్‌లో 95.86% శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారన్నారు. ఈ సెట్ బీఎస్సీ మ్యాథ్స్‌లో పెద్దపల్లికి చెందిన యాదగిరి మొదటి ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సెట్ కెమికల్ ఇంజనీరింగ్‌లో ఏపీకి చెందిన మనోహర్ మొదటి ర్యాంక్ సాధించారన్నారు. ఈసెట్‌లో క్వాలిఫైన వారికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ అభినందనలు తెలియజేశారు. జూన్ 2 నుంచి ఈ సెట్ అడ్మిషన్లు మొదలవుతాయని లింబాద్రి వెల్లడించారు. కాగా ఈనెల 6వ తేదీన తెలంగాణ ఈసెట్ పరీక్షను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 99 కేంద్రాలను ఏర్పటు చేశారు. మొత్తం 200 మార్కులకు గానూ ఆన్‌లైన్ విధానంలో ఈ రాత పరీక్ష జరిగింది. ఇంజినీరింగ్, ఫార్మసీ, బీస్సీ మ్యాథమెటిక్స్ విభాగాలకు ఈ పరీక్ష జరిగింది.



# ఇంటర్మీడియెట్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి

## కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

## ఆదనవు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత

సూర్యాపేట ,మే 20(వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలో ఇంటర్మీడియెట్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 21 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల ఉదయం 9.00 నుండి మధ్యహం 12.00 గంటలవరకు ప్రథమ సంవత్సరం పరీక్షల తేదీ 24.5.2024 నుండి తేదీ 3.6.2024 వరకు తీరి పరీక్షలు అలాగే ద్వితీయ సంవత్సరం తేదీ 24.5.2024 నుండి 3.6. 2024 వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగునని అలాగే పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు అలాగే జిరాక్స్ కేంద్రాలు ముచివేయలని అన్ని కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు, నిరంతర విద్యుత్, త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. సూర్యాపేటలో 8 కేంద్రాలు, తిరుమలగిరి లో ఒకటి, తుంగతుర్తి ఒకటి, నెమ్మికల్ లో ఒకటి కోదాడలో 5 కేంద్రాలు, నడిగూడెంలో ఒకటి, హుజూర్ నగర్ లో రెండు, నెరేడుచర్ల లో ఒకటి, మట్టం పల్లి లో ఒకటి చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు.

అదేవిదంగా ద్వితీయ సంవత్సరం 4.6.2024 నుండి 8.6 2024 వరకు ఉదయ%శీ% 9.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు అలాగే మధ్యాహ్నం 2.00 నుండి 5.00 గంటల వరకు అదేవిదంగా ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష తేదీ. 10.6.2024 న ఉదయం 9.00 గంటలకు జరుగునని అన్నారు. అలాగే తేదీ.11.6.2024న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగునని తెలిపారు. అదేవిదంగా తేదీ.12.6.2024 న ఎథిక్స్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్లు ఫ్లేయింగ్ స్క్వాడ్ లుగా నియమించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కృష్ణయ్య, సెక్షన్ పర్యవేక్షకులు పద్మారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు వాత పెట్టాలి

తొర్రూరు, మే 20 వాయిస్ టుడే :వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కర్రు కాల్చి వాత పెట్టాలి అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు, కామారెడ్డి ఎమ్మెల్యే, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి లు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలను ఇచ్చి నిరుద్యోగులను, ఉపాద్యాయులను, విద్యార్థుల ను,మేధావులను మోసం చేసి అధికారంలో కొనసాగిన, కొనసాగుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లకు ఉ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కు సరైన బుద్ధి చెప్పాలని కోరారు.అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ గారి కి కానుకగా అందించాలని కోరారు.ఉపాధ్యాయ, ఉద్యోగ,



నిరుద్యోగ మరియు విద్యార్థుల పక్షాన గత ముప్పై సంవత్సరాలుగా పోరాడుతున్న బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు ఎమ్మెల్సీ గా గెలిపిస్తే మండలిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి,ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టి ప్రశ్నించే గొంతుక అవుతాడని, పట్టభద్రులు విచక్షణతో ఆలోచించి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల అశోక్ రెడ్డి,లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, పల్లె కుమార్, రంగు రాములు,దొంగరి మహేందర్,దుబ్బ రాజశేఖర్,సుంకరనేని కోటేశ్వర్,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, మోడపల్లి సోమన్న,అలిసేరి రవిబాబు,గడ్డం నరేందర్, శ్రీకాంత్, చలువాది సత్యనారాయణ, కిన్నెర యాదగిరి, సురేష్, సుధాకర్, రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, రాజకుమార్, నవీన్, సంతోష్, శివ, రాజు, అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

వరంగల్ (వాయిస్ టుడే) మే 20 వరంగల్ తూర్పు పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖిలా వరంగల్ రెండు మండలాల్లో కలిపి ఎనిమిది పోలింగ్ కేంద్రాలు అధికారులుఏర్పాటు చేశారు. 8 పోలింగ్ కేంద్రాల్లో 31 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు.

**వరంగల్ మండలంలో 5 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు**

వివేకానంద కాలేజీ (100నుండి 105 బూతులు), ఇస్లామీయ కాలేజీ (106నుండి 110బూతులు), ఏవివి కాలేజీ (111నుండి 116 బూతులు), ప్రభుత్వ బాలికల కాలేజీ క్రిష్ణకాలనీ (117 & 118 బూతులు), ప్రభుత్వ పాఠశాల, సుందరయ్యనగర్, ఎనుమాముల (119 &120 బూతులు)

ఖిలా వరంగల్ మండల కేంద్రములో 3 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల,రంగశాయిపేట (121 నుండి 124 బూతులు), ప్రభుత్వ పాఠశాల, కరీమాబాద్ (125 నుండి 127 బూతులు), ప్రభుత్వ పాఠశాల, శివనగర్ (128 నుండి 130 బూతులు). ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అధికారులు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు

# వరంగల్ పట్టభద్రుల భాజపా అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

## గంటా రవికుమార్



వరంగల్ (వాయిస్ టుడే) మే 20: వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట రూరల్ మండల అధ్యక్షులు రాయబారపు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన ప్రైవేటు టీచర్లు మరియు పట్టభద్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అనంతరం గంట రవికుమార్ పట్టభద్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎన్నిక అనేది చాలా ముఖ్యమని, చదువుకున్న వాళ్లు మేధావులు విద్యావంతులు సమాజానికి ఉపయోగపడే వారిని ఎన్నుకుంటారన్నారు. రెండుసార్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చిన ప్రజలు మార్పు కోసం బిజెపి పార్టీకి అవకాశం ఇస్తారని దృఢంగా నమ్ముతున్నామని, మీ యొక్క ఓటు మొదటి (1) ప్రాధాన్యత ఓటు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి మరియు నియోజకవర్గ పట్టభద్రులు, నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ(ఎం) మద్దతు

## సిపిఐ (ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

సూర్యాపేట: మే, 20. (వాయిస్ టుడే ప్రతినిధి): నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మిఅన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆమె మాట్లాడుతూనల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర పార్టీ నిర్ణయించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా, ఇప్పుడు కూడా బీజేపీని ఓడించటం కోసం ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని,పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలనీ, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపు నిస్తుందని అన్నారు. సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టి పల్లి సైదులు, కోట గోపితదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెం ,రత్నవరం దేవాలయాల్లో వార్షికోత్సవాలు

కోదాడ/కోదాడ/నడిగూడెం ,మే20 (వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానము, రత్నవరంలో శివాలయంలో సోమవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తులు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయములో మూలవిరాట్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పసుపులేటి బాలకృష్ణ దంపతులు 1,60,000 వి లవగల బంగారపు ఆరు దేవత విగ్రహాలకు,పుస్తెలను బహుకరించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ పూజారి స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులను ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 20) ఈనెల 27న జరగనున్న వరంగల్ – ఖమ్మం– నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా ఎన్నికల సిబ్బందికి సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపైసంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. 26వ తారీఖున శ్రీ రామచంద్ర ఆర్ట్స్ కాలేజ్ నందు అందరికీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుంది అదేవిధంగా 27వ తారీఖున రిసెప్షన్ కూడా అక్కడే ఉంటుంది అని తెలిపారు గత పార్లమెంట్ అసెంబ్లీ ఎలక్షన్లకు భిన్నంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నందు ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ వైస్ గా నెంబర్ ద్వారా ఓటు వేయవలసిందిగా పోలింగ్ స్టేషన్లో ఇచ్చిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ అనే వాడవల్సిందిగా ఇంకా ఏ విధమైన నెంబర్లు కాని పేర్లు కానీ సిగ్నేచర్ లు



కానీ రాయకూడదని తెలియజేశారు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా బ్యాలెట్ పేపర్ ని నిలువుగా ముందు తర్వాత అడ్డంగా మడిచి బ్యాలెట్ పేపర్ను బ్యాలెట్ బాక్స్ లో వేయవలసిందిగా తెలియజేశారు. ముఖ్యమైన నిబంధనలు పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చుని కలెక్టర్ అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటర్ గోప్యంగా తన ఓటు హక్కును యోగించుకునేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తీసుకోవలసిన చర్యలు, వారికున్న హక్కులు, బాధ్యతలను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగపరచుకొని తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బంది అందరూ ఫామ్ 12 ని ఉపయోగించుకొని ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, ట్రైనింగ్ నోడల్ అధికారి అలీమ్, డిఎల్ఎంటి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ పిఓ ఏ పిఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోజు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించుటకు కొనుగోలు కేంద్రాలు పగలు, రాత్రి పనిచేసేలా చక్కటి కార్యాచరణతో ముందుకు సాగాలి

### టెలికాన్ఫరెన్స్ లో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ప్రత్యేకాధికారి డా. శరత్

కామారెడ్డి బ్యూరో మే 20 వాయిస్ టుడే: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఈ నెల 24 లోగా పూర్తి చేయవలసినదిగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ప్రత్యేకాధికారి డా. శరత్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పై సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, పౌర సరఫరాల అధికారులు, సహకార శాఖ అధికారులు, ఐకెపి, ఆర్డీఓలు, వ్యవసాయ శాఖాధికారులు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా చేస్తున్నారని, రైస్ మిల్లర్లు కూడా సహకరిస్తున్నారని ప్రశంసిస్తూ ఇదే స్పూర్తితో అధికారులు సమన్వయంతో శుక్రవారం లోగా కొనుగోళ్ళ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసి కేంద్రాలను మూసివేసిన 180 కేంద్రాల సిబ్బందిని, హమాలీలలను, తూకం యంత్రాలను వద్దు ఎక్కువగా ఉన్న కేంద్రాలకు తరలించి త్వరితగతిన మిల్లులకు తరలించేలా చూడాలన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తరలింపులో కాస్త ఇబ్బందులెదురైనా ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉన్నందున రోజు 10 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం తరలించుటకు నేటి నుండి కొనుగోలు కేంద్రాలు పగలు, రాత్రి పనిచేసేలా చక్కటి కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. తహసీల్ధార్లు, వ్యవసాయాధికారులు, ఎపిఎం లు భాద్యత తీసుకొని కేంద్రాలను సందర్శించి కేంద్ర నిర్వహకలు వచ్చే నాలుగు రోజులల్లో పూర్తి ధాన్యం సేకరించేలా చూడాలన్నారు. మిల్లర్లను నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, సమయానుకూలంగా కేంద్రాలకు లారీలు సమకూర్చేలా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమన్వయము చేసుకుంటూ కేంద్రాలలో, మిల్లులలో సకాలంలో లోడింగ్, అన్ –లోడింగ్ జరిగేలా మానిటరింగ్ అధికారులకు సూచించారు.



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 2.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 97 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి డబ్బులు చెల్లించామని ప్రత్యేకాధికారికి తెలిపారు. కాగా ఇందులో 230 కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేశామని, అక్కడి హమాలీలలను, తూకం కొలిచే యంత్రాలను వద్దు ఎక్కువగా ఉన్న కేంద్రాలకు తరలించి ప్రతి రోజు కొన్ని కేంద్రాల చొప్పున మిగిలిన 120 కేంద్రాలలో శుక్రవారం నాటికీ పూర్తిగా కొనుగోలు చేసే విధంగా రోజువారీ కార్యాచరణ రూపొందించి అధికారులతో మానిటరింగ్ చేస్తున్నామన్నారు. అన్నిబాయిల్డ్ రైస్ మిల్లులలో స్టోరేజి ఎంత ఉందొ చూస్తూ మిల్లుల సామర్థ్యము మేరకు ధాన్యం తరలిస్తున్నామన్నారు. కాగా అడ్లూర్, తలమడలో పంట కోతలు నడుస్తున్నాయని ఇంకా 760 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని వ్యవసాయాధికారులు తెలిపారని, అట్టి ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి రోజు కేంద్రం వారీగా ఎన్ని ధాన్యం కుప్పలు ఉన్నాయో మానిటరింగ్ చేస్తూ సింగిల్ డిజిట్ లారీలు అవసరమున్న త్వరగా ధాన్యం తరలించి మిగతా కేంద్రాలకు రోజు 10,12 లారీల చొప్పున పంపుతూ వచ్చే నాలుగు రోజులలో ధాన్యం సేకరణ పూర్తయ్యే విధంగా చూస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డీఎస్ ఓ మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం, వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, సహకార శాఖ అధికారులు ప్రశాంత్ రెడ్డి, భూమయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఆర్డీఓలు, తహసీల్ధార్లు, వ్యవసాయాధికారులు, ఐకెపి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీలుతో సాగు ఎన్నో లాభాలు లాభాలు



వాయిస్ టుడే మే 21 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) మర్కుక్ మండలం లో, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గణేష్ పల్లి లో జీలుగు విత్తనాలు రాయితీ పై లభ్యం అవుతున్నాయి అని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి తెలియజేసారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగు వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది. 60 కిలోల నతజని, 15 కిలోల భాస్వరం, 50 కిలోల పోటాష్ భూమిలో కలుస్తుంది. జీలుగు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయి. కలుపు మొక్కలు పెరగకుండా నివారించ వచ్చు. చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతాయి అని తెలియజేసారు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని తెలియజేసారు.



## బీరప్ప బండారు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ మే 20 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ మండలంలోని సోమేశ్వర బండ, లింగంపల్లి గ్రామాల్లో బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమేశ్వర బండ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, పాల్గొన్ని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులపై బండారు చల్లారు. ఇక లింగంపల్లి గ్రామంలో సైతం బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇక కొల్లంపల్లి దర్గాలో సైతం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నేతలు చంద్రకాంత్ గౌడ్, గణేశ్ కుమార్, ఎ.రవి కుమార్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపాదవల్లభుని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత రాజుల ఆశిరెడ్డి

మక్తల్ మే 20 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ మండలం వల్లభాపుర దత్తక్షేత్రం సమీపంలో కుర్మిగడ్డ వద్ద వెలిసిన శ్రీపాద వల్లభుని బీఆర్ఎస్ నేత రాజుల ఆశిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. హైదరాబాద్ కు చెందిన తన ఇంజనీరింగ్ మిత్రులతో కలిసి స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో వెలసిన దత్తాత్రేయుడి అవతారం శ్రీపాద వల్లభుని దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. క్రిష్ణ నది మధ్యలో శ్రీపాద వల్లభుడు కొన్ని సంవత్సరాలపాటు తపస్సు ఆచరించారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలిపారు.



## బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి మే 21( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) హుస్నాబాద్ పట్టణంలోని బాలవికాస ప్లాంట్లు మూసి వేయడం జరిగింది దీనితో పట్టణ ప్రజలు మంచినీళ్ల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇందులో బాల వికాస ప్లాంట్ లోని ఆర్థిక లావాదేవీలు మరియు ఎన్నికలు నిర్వహించాలని కోరడం జరిగింది అంతేకాకుండా ప్లాంట్లు మున్సిపల్ భవనాల్లో నిర్వహిస్తున్న కూడా దానికి సంబంధించిన ట్యాక్స్ చెల్లించడం లేదు ప్రజలు ప్రజల యొక్క ధనం దుర్వినియోగం అవుతుందని ఇకనైనా అధికారులు బాలవికాస ప్లాంట్లపై చర్య తీసుకొని హుస్నాబాద్ పట్టణ ప్రజలను మంచినీటి సమస్యనుంచని కాపాడాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది ఇందులో బీసీ సంఘాల నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మరియు వరియోగ్ల మురుగదల స్వామి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉంది ఉదార స్వభావం చూపరాదు

### మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ జరిగితే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మే 20 వాయిస్ టుడే: ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 24 నుండి జూన్ 3 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలు, ఒకేషనల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలకు 10,511 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఇందుకోసం 29 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని ఉదార స్వభావం చూపరాదని, మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ అనుమతించవద్దని తద్వారా జిల్లాకు చెడ్డపేరు రావడమే గాక పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. పరీక్షలు జరుగుతున్నపుడు పరీక్షా కేంద్రాన్ని మొత్తాన్ని కలియ తిరగాలని, పరీక్షలు సాఫీగా, పారదర్శకంగా జరిగేలా చూడాలని, ఏ చిన్న సమస్య రాకుండా చూడాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని, ఒక్క నిముషం ఆలస్యమైన విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు.పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు శ్రీనాథ్, నాగేశ్వరయ్య, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## తీన్మార్ మల్లన్నకే మా మద్దతు: పిజేఏ

### తీన్మార్ మల్లన్నను గెలిపించాలి: వై వి



హైదరాబాద్ ,మే 20(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో మే నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ,ఏనుగుల వీరాంజనేయులు, కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించడంలో తీన్మార్ మల్లన్న ప్రముఖ పాత్ర పోషించారని ,జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతూ అనేక రకాల ఇబ్బందులు పడ్డ తీన్మార్ మల్లన్న బాధలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటీ చేసే అవకాశం కల్పించిందని ప్రజా సమస్యలపై పోరాడే మల్లన్న గెలుపుకు ప్రతి జర్నలిస్ట్ మిత్రులు, కృషి చేయాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వీరాంజనేయులు కోరారు.

## ఇంగ్లీష్ మీడియం ప్రవేశం కోరం అర్హులైన ఎస్సి బాల, బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానం

### ఎస్సి కులాల అభివృద్ధి అధికారి రజిత

కామారెడ్డి బ్యూరో మే 16 వాయిస్ టుడే: 2024 – 25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద 1 వ తరగతిలో డే స్కాలర్ ఇంగ్లీష్ మీడియ నందు, 5 వ తరగతిలో రెసిడెన్షియల్ గా ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశం కోరం అర్హులైన ఎస్సి బాల,బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎస్సి కులాల అభివృద్ధి అధికారి రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతిలో ప్రవేశానికి 1 జూన్, 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించి ఉండాలన్నారు,. కుటుంబ వార్షికాదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర ఉండాలన్నారు. దరఖాస్తు వెంట జనన, కుల ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతపరచాలని సూచించారు. 5వ తరగతిలో ప్రవేశానికి పై ధ్రువీకరణ పత్రాలతో పాటు 4వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డు, బోనఫైడ్ అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులను జతపరచాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల బాల,బాలికలు కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో జూన్ 7 వరకు దరఖాస్తు పొంది అందువెంట పై తెలిపిన ధ్రువపత్రాలను జూన్ 7 లోగా సమర్పించాలని, దరఖాస్తు సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా చూపించాలన్నారు. జూన్ 11 న మధ్యాన్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయబడునని, వివరాలకు 8328015942 నెంబరును సంప్రదించవచ్చని రజిత తెలిపారు.




## యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ఈనెల 24లోగ పూర్తిచేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి బ్యూరో మే 20 వాయిస్ టుడే : యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ఈనెల 24 లోగ పూర్తిచేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కామారెడ్డి డివిజన్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో సోమవారం ధాన్యం కొనుగోలు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో కామారెడ్డి డివిజన్ కొనుగోలు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువలు లేకుండా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లారీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లకు పంపి అన్లోడ్ చేయించాలని సూచించారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా సహకార, సివిల్ సప్లై అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జ్ సివిల్ సప్లై మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్లు, సహకార సంఘాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 3,5,8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ



కామారెడ్డి బ్యూరో మే 20 వాయిస్ టుడే: బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద 2024–25 విద్యాసంవత్సరంలో 3,5,8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతిలో బాలురకు 7, బాలికలకు 4, 5వ తరగతిలో బాలురకు 4, బాలికలకు 2, 8వ తరగతిలో బాలురకు 3, బాలికలకు 2 సీట్లు కలవని ఆయన తెలిపారు. ప్రవేశానికై తలిదండ్రుల వార్షికాదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో ఒకటిన్నర లక్ష ఉండాలని, దరఖాస్తు వెంట ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, పూర్వపు తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, బోనఫైడ్ జతపరచి జూన్ 6 న సాయంత్రం 5 గంటలలోగా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తులో గల 208 నెంబరు గదిలో ఉన్న జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని అంబాజీ తెలిపారు. జూన్ 12 న జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంపిక జరుగునని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కొరకు కార్యాలయ పనివేళలో సంప్రదించవలసినదిగా అంబాజీ తెలిపారు.




## బాలవికాస ప్లాంట్ల ఎన్నికలు మరియు ఆర్థిక లావాదేవుల గురించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

వాయిస్ టుడే ప్రతినిధి మే 21( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) హుస్నాబాద్ పట్టణంలోని బాలవికాస ప్లాంట్లు మూసి వేయడం జరిగింది దీనితో పట్టణ ప్రజలు మంచినీళ్ల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్కికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇందులో బాల వికాస ప్లాంట్ లోని ఆర్థిక లావాదేవీలు మరియు ఎన్నికలు నిర్వహించాలని కోరడం జరిగింది. అంతేకాకుండా ప్లాంట్లు మున్సిపల్ భవనాల్లో నిర్వహిస్తున్న కూడా దానికి సంబంధించిన ట్యాక్స్ చెల్లించడం లేదు ప్రజలు ప్రజల యొక్క ధనం దుర్వినియోగం అవుతుందని ఇకనైనా అధికారులు బాలవికాస ప్లాంట్లపై చర్య తీసుకొని హుస్నాబాద్ పట్టణ ప్రజలను మంచినీటి సమస్యనుంచని కాపాడాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఇందులో బీసీ సంఘాల నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మరియు వరియోగ్ల మురుగదల స్వామి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



## అంగరంగ వైభవంగా బీరన్న కామరతి కళ్యాణ వేడుకలు

వాయిస్ టుడే మే 21( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి) హుస్నాబాద్ మండలంలోని సిసి పల్లెలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం వీరన్న పట్నాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో గ్రామస్తులందరూ పాల్గొని స్వామి వారికి బోనం సమర్పించి పట్నాలు వేసుకొని బంధుమిత్రులతో అందరూ సంతోషంగా పండుగ నిర్వహించడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ

వాయిస్ టుడే మే 21 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ సోమవారం 325 వ రోజుకు చేరుకుంది గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, కవి రాయరావు విశ్వేశ్వర రావు సోదరి సరళ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ తో పాటు బిర్యానీ అరటి పండ్లు ప్రభుత్వ దవాఖాన లోని రోగులకు బంధువులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ,లయన్ పరమేశ్వర చారి,లయన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన లో అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుంది అని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే ఈ రోజు ప్రముఖ కవి రచయిత విశ్వేశ్వరరావు సోదరి వర్ధంతి సందర్భంగా అల్పాహారంతో పాటు బిరియాని అరటిపండు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్,లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ సామా శ్రీధర్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.



## శివ శివ అలంకారప్రాయంగా కుండీలు.. వృధాగా పోతున్న మంచినీరు

### భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్‌లు

### స్పందించని మున్సిపల్ వాటర్ వర్క్ ఏఈ




కామారెడ్డి బ్యూరో మే 20 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రామ్ మందిర్ ఆవరణ లోని శివాలయంలో భక్తులకు, పశువులకు, (గోమాతలకు,) పక్షులకు నీటి కోసం ఏర్పాటుచేసిన కుండీలను ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వాహనాల తో అక్కడ ఉన్న కుండీలు చెడిపోయాయి. ఇదేంటని గల్లి వాస్తవ్యులు, ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులను ప్రశ్నించలేని పరిస్థితి. 45 వా వార్డ్ లో విచిత్రాలు జరుగుతున్నాయి. శివాలయం ఆవరణలో వేసవికాలంలో సేద తీరెందుకు, పశువులు, పక్షులు, బాటసారిలు, భక్తులు సేద తీరెందుకు వస్తుంటారు. నీరు లేకపోవడంతో పశువులు, పక్షులు, ఇతర జీవాలు, బాటసారులు, భక్తులు, శివ శివ అనుకుంటూ ప్రశ్నించలేని గొంతుతో శివాలయానికి తగ్గుతున్న భక్తులు, ఇబ్బందికరంగా మారింది. ఆలయ పరిసరాలు లో మినీ వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ దానిపై పై కప్పు లేకపోవడం, కోతులు ఎండ వేడికి తట్టుకోలేక అందులోనే నీటి దాహాన్ని తీర్చుకుంటున్నాయి. మున్సిపల్ వాటర్ వర్ప్ ఏఈ శ్యామ్ ను వాయిస్ టుడే కామారెడ్డి ప్రతినిధి వివరణ కోరటానికి ప్రయత్నించగా మాకు గతంలో చాలా రోజుల నుండి జీతం రావడం లేదని ఏదైనా ఉంటే రాసుకుండని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ సుజాత ను వివరణ కోరడానికి ప్రయత్నించగా సెల్ ఫోన్ లో అందుబాటులో రాలేదు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలకు కామన్ సర్వీస్ సెంటర్స్ పోర్టల్ పై శిక్షణ కార్య క్రమాలు

### వివరాలు వెల్లడించిన డాక్టర్ యస్ఎల్ఎన్.టి శ్రీనివాస్ స్టేట్ కోఆర్డినేటర్

సైదాపూర్ :(వాయిస్ టుడే ):భారత ప్రభుత్వం ప్రతిష్టత్మాకముగా చేపట్టిన సహకారం ద్వారా ఆర్థిక సమృద్ధి లో భాగముగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో కామన్ సర్వీసెస్ సెంటర్ పోర్టల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములకు అర్హత కల్పించుట ద్వారా ఆర్థిక వనరులను పెంచుటకు కేంద్ర ప్రభుత్వం విప్లవత్మాక నిర్ణయం తీసుకొనడం జరిగిందని, అందులో భాగముగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ పై రానున్న మూడు మాసాలలో శిక్షణ లు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు ప్రకారం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అందించిన గణంకాలు అనుసరించి తెలంగాణ రాష్ట్రము లో 390, ఆంధ్రప్రదేశ్ లో 1858సంఘముల పరిది లో ఈ శిక్షణ లు ఏర్పాటు చేయుటలో ఆయా రాష్ట్ర ప్రభుత్వం సహకారము తీసుకొనడం జరుగుతుందని, శిక్షణ అందించుటకు కేంద్ర%శీ% చే గుర్తుంచిన సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారని, దీనికి సంబందించిన పూర్తి ఆర్థిక సహాకారం కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కల్పిస్తున్న దని, నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్, న్యూ ఢిల్లీ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా తెలియచేసినారు.

# సినిమా వాయిస్



## మీరందిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు: ఎన్టీఆర్

మ్యాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం మే 20. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన అభిమానులు ఈ రోజును పండుగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సామాన్యుల నుంచి, సెలబ్రిటీలు, పొలిటీషియన్స్ వరకు అయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఫ్యాన్స్ అయితే సోషల్ మీడియాలో #JrNTR, Happy Birthday Anna అనే హ్యాష్‌ట్యాగ్‌లను ట్రెండింగ్‌లోకి తీసుకువచ్చారు. రక్తదానాలు, అన్నదానాలు, పండ్ల పంపిణీ వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ తమ హీరోపై అభిమానాన్ని చాటుకుంటున్నారు. మహేశ్‌బాబు,పవరన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి అగ్ర తారలు తమ సామాజిక మాద్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.



## ఛాలెంజింగ్ పాత్రల్లో మెప్పించాలని ఉంది

సైతాన్,
సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లతో
తెలుగు ప్రేక్షకుల అభిమానం పొందిన యంగ్
హీరోయిన్ దేవయాని శర్మ. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో
స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ లతో ఆమె నటిగా మంచి గుర్తింపు
పొందింది. దర్శకుడు మహీ వి రాఘవ్ రూపొందించిన సూపర్ హిట్
వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్ 2 సిరీస్ దేవయాని శర్మకు ఫేమ్ తీసుకొచ్చింది.
ఇలాగే ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ లో
నటిస్తూ ప్రేక్షకాభిమానం
పొందాలని కోరుకుంటున్నట్లు
చెబుతోంది దేవయాని శర్మ నటిగా
నా ప్రతిభను గుర్తించి సైతాన్,
సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లలో
మంచి రోల్స్ ఇచ్చిన దర్శకుడు మహీ వి రాఘవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా
అని ఈ సిరీస్ లలో నా నటనకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్
వచ్చిందని దేవయాని శర్మ అన్నారు.
ఇలాంటి మరిన్ని మంచి అవకాశాలు అందుకోవాలని ఉంది.
ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ నటిగా ప్రూవ్ చేసుకోవాలని
కోరుకుంటున్నా. ప్రస్తుతం కొన్ని ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్స్
కు డిస్కషన్స్ జరుగుతున్నాయన్నారు.

# మనోజ్ ది బ్లాక్ స్వార్డ్




'దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ వెండితెరపైకి వస్తున్నాను. ఏదైనా కొత్తగా డిఫరెంట్‌గా చేయడం నాకిష్టం. అందుకే డబ్బుకోసం కాకుండా నచ్చిన సినిమాలనే వెతుక్కుంటూ వెళ్లాను. మళ్లీ సినిమాను చేయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాను. ఓపికగా ఎదురు చూశాను. అలాంటి సమయంలో దర్శకుడు కార్తీక్ ఈ కథ చెప్పాడు.' అని మంచు మనోజ్ తెలిపారు.

ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఆయన నటిస్తున్న చిత్రం 'మిరాయ్'. ఇందులో మనోజ్ ప్రతినాయకుడిగా నటిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలోని మనోజ్ లేటెస్ట్ అవతార్‌ని మేకర్స్ రివీల్ చేస్తూ, 'మంచు మనోజ్ ది బ్లాక్ స్వార్డ్'గా ఫస్ట్‌లుక్ గ్లింప్‌ను హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఈ గ్లింప్‌లో మనోజ్ అత్యంత పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. మనోజ్ ఇంకా మాట్లాడుతూ 'తేజ సజ్జాకి థ్యాంక్స్ చెప్పాలి.

'ఈ సినిమాలో నువ్వు, నేను చేయాలి అన్నా.. కథ విను' అని అడిగాడు. ముచ్చటగా అనిపించింది. కథ అయితే నెక్స్ట్ లెవల్. ఇది రెండు పార్టులుగా వస్తుంది. తొలిపార్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ 18న విడుదల అవుతుంది. ఓ చారిత్రాత్మక నేపథ్యం చుట్టూ తిరిగే ఈ కథను కార్తీక్ అద్భుతంగా మలిచాడు.' అని తెలిపారు మంచు మనోజ్. ఇంకా యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు. సూపర్‌యోధగా తేజ సజ్జా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తిక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.



## గాడ్‌ఫాదర్ దర్శకుడితో ఇంకోసారి

చిరంజీవి 'గాడ్‌ఫాదర్' సినిమా చూసినవారందరూ దర్శకుడు మోహన్‌రాజా ట్కస్టైలిష్ మేకింగ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. చిరంజీవిని 'గాడ్‌ఫాదర్'గా చూపించడంలో వందశాతం సఫలీకృతుడయ్యారు డైరెక్టర్ మోహన్‌రాజా. అందుకే ఫలితానికి అతీతంగా అతనిపై ప్రశంసల వర్షం కురిపించారు మెగాస్టార్. ఆ ఇష్టంతోనే మరో అవకాశం కూడా ఇచ్చేసినట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కుమార్తె సుస్మిత పేరిట ఏర్పాటు చేసిన కొత్త నిర్మాణ సంస్థలో చిరంజీవి సినిమా చేయనున్నట్టు గతంలో ప్రకటించారు. ఆ సంస్థ నిర్మించే తొలి చిత్రానికి కల్యాణ్‌కృష్ణ దర్శకత్వం వహించనున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన విషయాలేం బయటకు రాలేదు. అందుతున్న సమాచారం మేరకు ఈ సంస్థ తొలి చిత్రాన్ని తెరకెక్కించే బాధ్యతను మోహన్‌రాజాకు అప్పగించినట్లు తెలుస్తున్నది. స్క్రిప్ట్ నెరేషన్ పూర్తయిందని, చిరంజీవి కూడా పచ్చజెండా ఊపేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం.